నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం
17 మార్చి
2024
పేజీలు 8

# అమరావతి
గుంటూరు, కృష్ణా




# మోగిన ఎన్నికల నగారా

## మే 13న ఏపీ అసెంబ్లీ ఎన్నికలు

- జూన్ 4 న ఓట్ల లెక్కింపు
- ఎన్నికలకు సర్వం సిద్ధం చేసిన అధికారులు
- ప్రవర్తనా నియమాలిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పండుగకు నగారా మోగింది. లోక్‌సభతో పాటు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయి. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం శని వారం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. . మే 13న ఏపీ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలు , పార్లమెంట్ ఎన్నికలు ఒకే షెడ్యూల్లో జరుగుతాయి. దేశవ్యాప్తంగా, ఐదు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు, దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల ప్రక్రియ 7 దశల్లో పూర్తవుతుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి అన్ని ఫలితాలను వెల్లడించనున్నారు.

ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ **18, 2024** న విడుదల చేస్తారు.

నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ: ఏప్రిల్ **25**.

నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ **26** ఉపసంహరణకు ఆఖరు తేదీ: ఏప్రిల్ **29**.

పోలింగ్ : మే **13** జరుగుతుంది. అన్ని దశల పోలింగ్ పూర్తికాగానే జూన్ **4** వ తేదీ ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు.

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** తెలుగు రాష్ట్రాల్లో ఒకే రోజున లోక్‌సభ ఎన్నికలు నిర్వహించనున్నారు. నాలుగో విడతలో భాగంగా మే 13వ తేదీన ఏపీలోని 25, తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అదే రోజున ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించనున్నారు. నాలుగో దశలో ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీకి,.పార్లమెంటుకు ఎన్నికలు జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్.ను ఎన్నికల సంఘం ప్రకటించింది. మే 13న ఏపీ అసెంబ్లీ ఎన్నికలు.. జరుగుతాయి. నాలుగో విడతలో జరిగే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ

**గుంటూరు జిల్లాలో ఇలా..** ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న 17 అసెంబ్లీ స్థానాలకు, 3 పార్లమెంట్ స్థానాలకు మే 13న ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం గుంటూరు పార్లమెంటు పరిధి కొత్త గుంటూరు జిల్లాగా ఉంది. ఈ జిల్లా పరిధిలో గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, మంగళగిరి, తెనాలి, పొన్నూరు, తాడికొండ, ప్రతిపాడు నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ ఏడు

మిగతా 2లో



నాడు నేడు ఏనాటికైనా.. బడుగులకు గొడుగు వంటిది తెలుగుదేశం పార్టీనే..

..4లో



సీఎం జగన్ పై ప్రజలందరూ పూర్తి విశ్వాసంతో ఉన్నారు

..7లో

## నేడు చిలకలూరిపేటలో ప్రజాగళం బహిరంగ సభ

**ప్రధాని నరేంద్ర మోడీ రాకతో భారీ భద్రత మధ్య వేదిక నిర్మాణం**

**ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న తెదేపా, జనసేన, బిజెపి నేతలు**




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** సుదీర్ఘ విరామం తర్వాత ప్రధాని మోదీతో చంద్రబాబు వేదిక పంచుకోనున్నారు. అటు పవన్ కళ్యాణ్ సైతం వీరితో జత కలవనున్నారు. ఈ ముగ్గురు కలిసి నేడు చిలకలూరిపేటలో జరగనున్న ప్రజా కలం సభలో మాట్లాడబోతున్నారు. ఈ సభ పై ప్రధాని ఓటర్లకు ఎలాంటి సందేశం ఇస్తారోనని ఎదురు చూస్తున్నారు. ఇందుకు చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి 'ప్రజాగళం' వేదిక కానుంది. ఎన్డీఏ లోకి తెలుగుదేశం పార్టీ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఏపీలో తెలుగుదేశం,జనసేన, బిజెపి మధ్య పొత్తు కుదిరింది. పోటీ చేసే స్థానాలను కూడా మూడు పార్టీలు ఎంచుకున్నాయి సీట్ల సర్దుబాటు ప్రక్రియ సైతం పూర్తయింది. అటు అభ్యర్థుల

మిగతా 2లో

## గుంటూరు జిల్లా వైకాపా అభ్యర్థులు ఖరారు

**పాత కొత్త కలయికతో రంగంలోకి దిగి అభ్యర్థులు**

**ప్రత్తిపాడు, గుంటూరు తూర్పు, పొన్నూరు, మంగళగిరి బరిలో కొత్త అభ్యర్థులు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** వైకాపా అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శనివారం మే నెలలో జరగనున్న అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయనున్న గుంటూరు జిల్లా అభ్యర్థులను ప్రకటించారు. ఇప్పటివరకు పలు జాబితాల్లో అభ్యర్థులను ప్రకటించిన వైకాపా, శనివారం రాష్ట్రవ్యాప్తంగా బు175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసే మొత్తం అభ్యర్థుల జాబితా ప్రకటించింది. గుంటూరు జిల్లాలోని 7 అసెంబ్లీ, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థులను మొత్తం ప్రకటించారు. ఇంతకుముందే పలు జాబితాలో గుంటూరు జిల్లా అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. గుంటూరు తూర్పు నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే షేక్ ముస్తఫా కుమార్తె షేక్ నూరి ఫాతిమా, గుంటూరు పశ్చిమ నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని పోటీ చేస్తారు. గత ఎన్నికల్లో చిలకలూరిపేట అసెంబ్లీ నుంచి గెలుపొందిన విడుదల రజిని నీ ఈసారి సీఎం జగన్ వ్యూహాత్మకంగా వ్యవహరించి గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి బదిలీ చేశారు. ఇప్పటికే రజిని వ్యూహాత్మకంగా తన ప్రచారం కొనసాగిస్తోంది. ప్రత్తిపాడు ఎస్సీ సెగ్మెంట్ నుంచి బాలసాని కిరణ్ కుమార్, అదేవిధంగా తాడికొండ ఎస్సీ నియోజకవర్గం నుంచి మేకతోటి సుచరిత పేర్లను ప్రకటించారు. సుచరిత ప్రస్తుతం పత్తిపాడు ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఆమెను ప్రత్తిపాడు నుంచి తాడికొండకు మార్చారు. జగన్ తొలి మంత్రివర్గంలో సుచరిత అత్యంత కీలకమైన హెూం శాఖ మంత్రిగా పనిచేశారు. మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థిగా. మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల కుమార్తె కాండ్రు శైలజను.

మిగతా 2లో

## ఎన్నికలకు, ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలి

**తెనాలి రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు**



**తెనాలి,మేజర్ న్యూస్:** రానున్న అసెంబ్లీ ఎన్నికలకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు పేర్కొన్నారు.రూరల్ మండలం కోపల్లె,గుడివాడ, కటేవరం గ్రామాలలో సిఐఎస్ఎఫ్ సాయుధ బలగాలతో శుక్రవారం కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ కవాతు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

## ఎన్నికల నగారా మోగింది

**మొదటిపేజి తరువాయి**

నియోజకవర్గాల్లో ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాలను ఎస్సీలకు రిజర్వ్ చేశారు. గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఇప్పటికే ఓటర్ల జాబితాను ప్రచురించి, ఓటరు ఫిర్యాదులను పరిశీలించే పనిలో అధికారులు ఉన్నారు. ఇప్పటికే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు జిల్లా కేంద్రాలకు చేరుకున్నాయి. జిల్లా ఎన్నికల అధికారులు , పోలీస్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఈవీఎంలు భద్రపరచబ డ్డాయి. ఇటీవల రాజకీయ పార్టీలకు ఈవీఎంలపై, వాటిని ఉపయోగించే విధానాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులను ఎన్నికల విధుల్లోకి తీసుకునేందుకు ఉన్నతాధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వాలంటీర్లను ఈ ఎన్నికల్లో ఉపయోగించవద్దని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి తక్షణమే అమలు చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన వసతులు గురించి పలు పలు దఫాలుగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అధికారులతో చర్చించారు. దశలవారీగా అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సరైన వసతులు లేని చోట పోలింగ్ కేంద్రాలను మార్పిడి చేసేందుకు ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం శనివారం ఆదేశాలు జారీ చేసింది. ప్రవర్తనావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం ప్రకటించింది. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల అధికారులకు సిబ్బందికి సహకరించాలని ఎన్నికల కమిషన్ సూచించింది. ఏప్రిల్ 1 వరకు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు ఉంటాయి

## నేడు చిలకలూరిపేటలో ప్రజాగళం బహిరంగ సభ

**మొదటిపేజి తరువాయి**

ఎంపిక సైతం ఒక కొలిక్కి వచ్చింది. ఈ తరుణంలో ఉమ్మడి ప్రచార సభ నేడు బొప్పూడిలో జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. చంద్రబాబుతో పాటు పవన్ సైతం పాల్గొనున్నారు. మొత్తం 300 ఎకరాల్లో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. అసాధారణ భద్రతతో పాటు ఆరు హెలిపాడ్స్ ను ఏర్పాటు చేశారు,8 అడుగుల ఎత్తులో సభా వేదికను నిర్మించారు. సభా వేదిక చుట్టూ ఇనుప గ్రిల్స్ తో బార్కేడింగ్ పూర్తి చేశారు. బైకులు, కార్లు కోసం ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేశారు. మూడు పార్టీల కీలక నేతలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. 60 అడుగుల వెడల్పు, 40 అడుగుల లోతుతో వేదిక నిర్మాణం జరిగింది. వేదిక పైకి పరిమిత స్థాయిలోనే నేతలనుఅనుమతించు నున్నారు. వేదికపై 14అడుగుల భారీ ఎల్ఈడి డిస్ ప్లే ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణంలో ప్రజలు వీక్షించేందుకు మరో 14 భారీ ఎల్ఈడీ లను ఏర్పాటు చేశారు. అటు వేదిక నేషనల్ సెక్యూరిటీ గార్డ్ ఎన్ఎస్జి ఆధీనంలో ఉంది. సభా ప్రాంగణంలో ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు చేశారు. సభ నిర్వహణకు మూడు పార్టీల నేతలతో 13 కమిటీలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీలకు లోకేష్ సమన్వయం చేస్తున్నారు. అటు భారీగా జన సమీకరణపై దృష్టి పెట్టారు. సుదీర్ఘ విరామం తర్వాత ప్రధాని మోదీతో చంద్రబాబు వేదిక పంచుకోనుండడంతో ఏర్పాట్లను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. అటు జన సైనికులు సైతం అహోరాత్రులు శ్రమిస్తున్నారు. ఇటు ఉభయ గోదావరి తో పాటు అటు కోస్తా,రాయలసీమ జిల్లాల నుంచి మూడు పార్టీల శ్రేణులు తరలివస్తున్నాయి. ఇప్పటికే సిద్ధం సభలతో వైసిపి ఆర్భాటం చేస్తుండగా.. ఇప్పుడు ఈ మూడు పార్టీల కలయికలో తొలి సభతో సవాల్ విసిరాలని గట్టి ప్రయత్నం చేస్తున్నాయి. ఇందులో ఎంతవరకు సక్సెస్ అవుతాయో చూడాలి.

# గుంటూరు జిల్లా వైకాపా అభ్యర్థులు ఖరారు

అభ్యర్థిగా ప్రకటించారు. శైలజ కాంద్రు కమలకు కుమార్తెతో పాటు, వైకాపా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు కోడలు కావడం విశేషం. ముందుగా ఊహించినట్లు మంగళగిరి అసెంబ్లీ నుంచి బీసీ మహిళను ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. పొన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి అంబటి మురళీకృష్ణ పేరును ప్రకటించారు. గత కొంతకాలం నుంచి మురళీకృష్ణ పొన్నూరు నియోజకవర్గం లో పర్యటిస్తూ బజరంగ సమస్త ద్వారా దాదాపు 80 వేల మంది పేదలకు ఉచితంగా కళ్ళజోళ్ళ పంపిణీ, యాంజియోగ్రామ్, గుండె ఆపరేషన్లు నిర్వహించి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక్కడ కొనసాగుతున్న స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యను జగన్ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించారు. తొలిసారిగా కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని




గుంటూరు పార్లమెంటు స్థానానికి ప్రకటించి జగన్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఈ పార్లమెంట్ ఆవిర్భవించాక కాపు సామాజిక వర్గానికి చెందిన నేత పోటీ చేయటం ఇదే తొలిసారి కావటం విశేషం. 2019లో వైకాపా అధినేత జగన్ తొలిసారిగా పొన్నూరు అసెంబ్లీ సీటును కాపు సామాజిక వర్గానికి చెందిన కిలారు వెంకట రోశయ్యకు కేటాయించి విజయం సాధించారు. అదేవిధంగా ఈసారి గుంటూరు పార్లమెంటుపై. కాపు కార్డును జగన్ ప్రయోగించారు. తెనాలి అసెంబ్లీ నుంచి తిరిగి సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నా బత్తిని శివకుమార్ పోటీ చేస్తున్నారు. ఆయన పేరును అధికారం గా ప్రకటించారు. బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని హీటెక్కించేందుకు సకల సన్నాహాలు చేసుకుంటున్నారు.

# అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి : స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి రోశయ్య

పెదకాకాని మేజర్ న్యూస్: రాజకీయ ప్రక్షాళన ధ్యేయంగా బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారమే లక్ష్యంగా పొన్నూరు నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా తొలి అడుగు వేసిన తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని వరికుంట రోశయ్య మాదిగ పేర్కొన్నారు పెదకాకాని గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోశయ్య మాదిగ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పార్టీల నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన నాయకులు పొన్నూరు నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసారని సంపాదనే ధ్యేయంగా పొన్నూరు నియోజకవర్గంలో ఉన్న సహజ వనరులను కొల్లగొట్టి కోట్లు గడించారని 25 ఏళ్ళు ఎమ్మెల్యేగా పనిచేసిన ఒకరైతే ఐదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన నాయకులు మరొకరిని ఎవరి హయాంలో కూడా పొన్నూరు నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని సంక్షేమం పేరుతో పొన్నూరు నియోజకవర్గాన్ని దోచుకుంటున్నారని పొన్నూరులో అభివృద్ధి పడక వేసిందని ఆరోపించారు పొన్నూరు ఓటర్లు మార్పు కోరుకుంటున్నారని వారి ఆలోచనలకు అనుగుణంగా తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీకి నిలబడుతున్నామని ఆయన అన్నారు తాను ఎమ్మెల్యేగా గెలిస్తే పొన్నూరు నియోజకవర్గంలో ప్రతి మండలానికి వంద పడకల ఆసుపత్రిని ప్రతి మండలంలో పదివేల మందికి ఉచిత



గృహాల నిర్మాణం ప్రతి మండలంలో జూనియర్ డిగ్రీ కళాశాల నిర్మాణం నియోజకవర్గ పరిధిలోని దేవాలయాలు చర్చిలు అభివృద్ధి చేయుట ప్రతి గ్రామానికి తాగునీరు అందించడం నియోజకవర్గం లోని శివారు కాలనీలా అభివృద్ధి ఉచిత విద్య ఉచిత వైద్యం ఉచిత కరెంటు వ్యవసాయ పనిముట్లు వ్యవసాయం లాభసాటిగా మార్చడం రైతులకు రుణాలు వడ్డీ లేని రుణాలు వంటి కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్రం కోసం పోరాడిన వారిలో పొట్టి శ్రీరాములు అగ్రగణ్యులని ఆయన త్యాగ బుద్ధిని నేటి యువత అలవరుచుకోవాలని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఎంఎల్ఏ కార్యాలయంలో అమరజీవి చిత్రవటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి రాష్ట్రానికి అమరజీవి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల రైతు విభాగ జోనల్ ఇన్ చార్జ్. మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీరవెంకటేశ్వరరావు, ఎంపిపి తుంగల నుమతీదేవి, జడ్.పి.టి.సి చింతలపూడీ లక్ష్మీనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ, అవనిగడ్డ పట్టణ, మండల పార్టీ యూత్ అధ్యక్షులు అన్నవరెడ్డి రామదాను, చింతలపూడీ బాలభాస్కర్, గార్లపాటి గోపి, నలుకుర్తి రమేష్ లతో పాటు వలు వురు పాల్గొని మన నివాళ్ళు అర్పించారు. అనంతరం ఫైర్ స్టేషన్ సమీపంలో గల అమరజీవి, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.

# తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో అమరజీవి జయంతి వేడుకలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యానం చిట్టిబాబు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి ఉత్సవాన్ని గాంధీక్షేత్రంలో మనంగా నిర్వహించారు. కృష్ణాజిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్. అమరజీవి చిత్రవటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. ఆయన ప్రాణ త్యాగం అనంతరం డిసెంబర్ 19 వ తేదిన ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తూ అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసిందని ఆమరణ దీక్షలో రోజులు గడిచే కొద్ది ఆరోగ్యం క్షీణిస్తున్నప్పటికీ మనోధైర్యంతో పట్టుదలతో తన లక్ష్యాలను సాధించిన అమరజీవి పొట్టి శ్రీరాములు నేడు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన చూపిన పోరాట మహిమ ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని ఆ మహానీయుని జ్ఞవకార్థం రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం స్థాపించిందని నెల్లూరి జిల్లా పేరును 2008 వ సంవత్సరంలోపొట్టి శ్రీరాముల నెల్లూరి జిల్లాగా పేరు మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడి.పి.టి.సి. జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎన్.సి నాయకులు ఎం ఆదినారాయణ, ఆర్యవైశ్య నాయకులు మంటశాల రాజమోహన్ రావు. బచ్చు రమునాథ్, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, అడపా శ్రీను, విశ్వనాధుని



మురళి, మేడికొండ విజయ్, యలవర్తి చిన్న, లింగం బాబూరావు, మోగావత్తు గోపి, బడే నుబ్బారావు, ముల్లపూడి శ్రీనివాసరావులతో పాటు వలువురు పాల్గొని పోలీస్ స్టేషన్ సమీపంలో గల పొట్టి శ్రీరాములు, గాంధీజీ విగ్రహాలకు కూడా పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు.

## 10వ తరగతి విద్యార్థులకు పెన్ను లు, ప్యాడ్ లు పంపిణీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 10 వ తరగతి విద్యార్థులకు శ్రీరామ వెల్ఫేర్ సోసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు పెన్ను , ప్యాడ్ లు పంపిణీ చేశారు. ఈ నెల 18 వ తేది సోమవారం నుండి 10 వ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా వరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మోపిదేవి, చల్లవల్లి మండలాల్లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో విద్యను అభ్యసిస్తున్న 65 మంది విద్యార్థులకు అవనిగడ్డలోని శ్రీ సిద్దార ట్యుటోరియల్స్ లో కోచింగ్ తీసుకుంటున్న 55 మంది విద్యార్థులకు శనివారం వరీక్ష పాడ్లు, స్టేషనరీ శ్యామ్ కిషోర్ నాయుడు విద్యార్థులకు వంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి సాల్మన్ రాజు, ఆ యా హాస్టల్స్ వార్డెన్లు, శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు నరసింహానాయుడు, మోపిదేవి కోటేశ్వరరావు, గూడవల్లి తిలక్, వనువులేటి లాల్, సాయి ఫణీంద్ర, రవి తదితరులు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి నహాయనిధి చెక్కులు వంపిణీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నహాయనిధి చెక్కులను శాననసభ్యులు సింహాద్రి రమేష్ బాబు వంపిణీ చేశారు. శనివారం నియోజకవర్గంలోని వలువురు లబ్దిదారులకు ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు తన కార్యాలయంలో ముఖ్యమంత్రి నహాయనిధి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. మోపిదేవి మండలంలో ముగ్గురికి, కోడూరు మండలంలో ఒకరికి మొత్తం నలుగురికి 98 వేల రూపాయల విలువ గల చెక్లను సింహాద్రి వంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల రైతు విభాగ జోనల్ ఇన్చార్జ్ కడవకొల్లు నరసింహారావు, యువనాయకుడు వికాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్.పి.టి.సి చింతలవూడీ లక్ష్మీనారాయణ, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు గరికిపాటి బుల్లి కోటేశ్వరరావు, రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి గాజుల రాజగోపాల్ తో పాటు తదితరులు పాల్గోన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



**కంచికచర్ల మార్చి 16 మేజర్ న్యూస్** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అన్నారు. మండలంలోని పెండ్యాల గ్రామంలో శనివారం సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.మండల పరిషత్ నిధులు రూ.18 లక్షల వ్యయంతో పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మొండితోక మాట్లాడుతూ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమ ప్రాధాన్యత ఇస్తూ నిధులు మంజూరు చేస్తున్నామని , గ్రామాల్లో పెద్ద ఎత్తున రోడ్లు డ్రైనేజీల నిర్మాణాల పై దృష్టిపెట్టా మనీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి స్పోర్ట్స్ ఫెస్ట్ లో అమ్రిత సాయి విద్యార్థుల ప్రతిభ



**కంచికచర్ల మార్చి 16 మేజర్ న్యూస్** పరిటాల సమీపం లోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి లో నిర్వహించిన స్పోర్ట్స్ ఫెస్ట్ లో కబడ్డీ మరియు బాడ్మింటన్ విభాగాలలో సత్తా చాటి బహుమతులు కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ తెలియ చేసారు.ఇటీవల ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వేదిక గా, నిర్వహించిన జాతీయ స్థాయి స్పోర్ట్స్ ఫెస్ట్ కబడ్డీ విభాగం లో వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 32 టీమ్స్ పోటీ పడగా, అమ్రిత సాయి కళాశాల కబడ్డీ జట్టు మొదటి స్థానం కైవసం చేసుకుందని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ శ్రీ కె. రామ్మోహన రావు తెలియ చేసారు. అంతే కాకుండ కేఎల్ యూనివర్సిటీ నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో కబడ్డీ విభాగం లో మొత్తం 40 జట్లు పోటీ పడగా అమ్రిత సాయి జట్టు రెండవ స్థానం కైవసం చేసుకున్నది. అమ్రిత సాయి కళాశాల కబడ్డీ టీం సభ్యులకు టోర్నమెంట్ నిర్వాహకులు మొమెంటో, ప్రశంస పత్రాల తో పాటు నగదు బహుమతి, విన్నింగ్ కప్ అందజేశారు. విట్ యూనివర్సిటీ నిర్వహించిన పోటీలలో బాడ్మింటన్ విభాగం లో అమ్రిత సాయి విద్యార్థులు రన్నర్స్ గా నిలిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ తెలియ చేసారు. ఈ సందర్భంగా శనివారం ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శశిధర్ మాట్లాడుతూ తమ కళాశాల లో విద్యార్థులకు అకడమిక్స్ తో పాటు క్రీడల లో కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని దీని ఫలితంగా అద్భుత విజయాలు సాధించటం తో పాటు యూనివర్సిటీ స్థాయి లో రాణిస్తున్నామనితెలిపారు.గెలుపొందిన కబడ్డీ మరియు బాడ్మింటన్ టీం విద్యార్థులను సెక్రటరీ మరియు కరస్పాండెంట్ శ్రీ కె. రామ్మోహన రావు , ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ , అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి , అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ యమ్ .శ్రీదేవి, ఫీజికల్ డైరెక్టర్స్ పి.శ్రీనివాస రావు , పి. శివ రామ కృష్ణ, అన్ని విభాగాల అధిపతులు అభినందించారు.

# హరిజనోద్ధరణకు పొట్టి శ్రీరాములు కృషి ఎనలేనిది

**తుళ్లూరు మేజర్ న్యూస్** హరిజన ఉద్ధరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన సేవలు ఎనలేనివని గ్రంథాలయ అధికారి టి గిరిధర్ కుమార్ పేర్కొన్నారు శనివారం తుళ్లూరు గ్రంథాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 120వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ 1901 మార్చి 16వ తేదీన నెల్లూరు జిల్లాలో జన్మించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహ పురుషుడు, మహనీయుడని కొనియాడారు ఆంధ్రులకు భాషా ప్రయుక్త రాష్ట్రల ఏర్పాటుకుకారణ భూతుడైనడని మహాత్మాగాంధీ బోధించిన సత్యము, అహింస హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంత కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అన్నారుస్వాతంత్ర ఉద్యమంలో చురుకైన పాత్ర వహించిన పొట్టి శ్రీరాములు గురించి స్మరించు కోవాల్సిన అవసరం ఉందని తెలిపారు1952 సెప్టెంబర్



15న 58 రోజుల అకుంఠిత దీక్ష తర్వాత 1952 డిసెంబర్ 15వ తేదీన పొట్టి శ్రీరాములు అమరజీవిఅయ్యాడనిఅన్నారుఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా గ్రంథాలయసంస్థ కార్యదర్శి శ్రీమతి వంకదారి సుబ్బ రత్నమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో జగనన్న పాలనకు సంపూర్ణ మద్దతు ఉంది : ఎమ్మెల్సీ అరుణ్ కుమార్



**నందిగామ, మార్చి 16, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని జుజ్జూరు – అల్లూరు గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూజగనన్న ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఇంటికి వెళ్లి వివరించాల్సిన బాధ్యత.. ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉంది.. రానున్న ఎన్నికల్లో పెత్తందారులకు – పేదలకు మధ్య ఎన్నికల యుద్ధం జరగబోతుంది. జగనన్నను మరొకసారి గెలిపించుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేయాలి.గత తెలుగుదేశం పాలనలోని జన్మభూమి కమిటీలు.. అవినీతి, అరాచకాలు.. దోపిడీ విధానాలతో ప్రజలు విసుగెత్తిపోయి.. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 151 సీట్లతో భారీ విజయాన్ని అందించారు.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా.. సీఎం జగనన్న పారదర్శక పాలన అందించారు.ప్రతి గ్రామంలో ఇంటి ముందుకే ప్రభుత్వ పరిపాలన అందించేలా గ్రామ సచివాలయ భవనాలు.. రైతు భరోసా కేంద్రాలు.. విలేజ్ హెల్త్ క్లినిక్ లు.. ప్రజలకు విశేషమైన సేవలందిస్తున్నాయి.. అదేవిధంగా ఇంటింటికి తాగునీటి కుళాయి కనెక్షన్లు.. కమ్యూనిటీ భవనాలు.. సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణాలు చేశాం అన్నారు.గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా ఇంటి స్థలం.. ఇంటి నిర్మాణానికి 1.80 లక్షల ఆర్థిక సహకారం అందిస్తూ.. ఏర్పాటుచేసిన జగనన్న కాలనీలు.. కొత్త ఊర్లను తలపిస్తున్నాయి.. దాంతో పాటు అమ్మ ఒడి, చేయూత, ఆసరా, చేదోడు, విద్యా కానుక, విద్యా దీవెన, చేనేత నేస్తం, రైతు భరోసా, ఇన్పుట్ సబ్సిడీ, వాహన మిత్ర, ఇలా దాదాపు 24 పథకాలకు సంబంధించిన డబ్బులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమవుతున్నాయి.ఇంత మంచి చేసిన జగనన్నకే ప్రజల మద్దతు ఉంటుంది.. మరొకసారి వీరులపాడు మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గారికి భారీ మెజారిటీ అందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి.. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాడానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన వివిఐటి రంగస్థల వేడుక

**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల నందు నిర్వహించిన థియేటర్స్ డే వేడుక వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సామాజిక శ్రేయస్సును కాంక్షిస్తూ వినోదం, విజ్ఞానం మేళవింపుతో వివిఐటి విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు అలరించాయి. ఈవేడుక నందు విభాగాల వారీగా ప్రదర్శించిన 8నాటికలను విద్యార్థులు వారి వేషధారణ, హావభావాలతో రక్తికట్టించారు. ఈకార్యక్రమానికి వర్ధమాన నటుడు, రంగస్థల యువ దర్శకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ నందీపురస్కార గ్రహీత రౌతు వాసుదేవరావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించగా విజేతలకు వివిఐటి చైర్మన్ వాస్ రెడ్డి విద్యాసాగర్ బహుమతులు అందజేసారు. స్త్రీల ప్రాముఖ్యాన్ని తెలియజేస్తు ఈ.సి.ఈ. విద్యార్థులు ప్రదర్శించిన " కలియుగరామాయణం", ఆస్థుల కోసం నేటితరం పాట్లు చూపుతూ ఐ.టి. విద్యార్థులు ప్రదర్శించిన' ఆర్థికలు", ప్రేమ గోప్ప తల్లిండ్రులు గొప్ప అంటూ ఈ.ఈ.ఈ. విద్యార్థులు ప్రదర్శించిన " సంఘర్షణ " నాటిక, ఎస్. అండ్ హెచ్ విద్యార్థులు ప్రదర్శించిన " తప్పెవరిదీ " నాటిక, రాజకీయ నేపథ్యంలో మెకానికల్ విద్యార్థులు "కుర్చీపోటు" నాటిక, ఓటు హక్కు ప్రాముఖ్యతను



తెలుపుతూ సి.ఎస్.ఈ. విద్యార్థులు ప్రదర్శించిన "ఈనాడు", తండ్రికొడుకుల ఇతివృత్తంగా సివిల్ విద్యార్థులు ప్రదర్శించిన "నాన్న క్షమించు" తప్పోపులను సమానంగా స్వీకరించాలి అంటూ సి.ఎస్. ఈ స్పెషలైజేషన్ విద్యార్థులు ప్రదర్శించిన" క్షమా " వంటి విభిన్ననాటికలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రములో ప్రిన్సిపాల్ డాఎం వై. మల్లికార్జునరెడ్డి, అకడమిక్స్ డీన్ డా?కె. గిరిబాబు, అడ్మిన్ డీన్ డాఎం ఎన్. కుమారస్వామి, థియేటర్స్ డే సమన్వయకర్త షేక్. రసూల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# వికృత చేష్టలు, ద్వంద్వవైఖరి వున్న నాయకులను తరిమికొడదాం: కేశినేని

## శివనాథ్ విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకి సంబంధించి చాలా ముఖ్యమై నవని,గతంలో జరిగిన ఎన్నికలు ఒక ఎత్తు,ఇపుడు జరగబోయే ఎన్నికలు ఒక ఎత్తుని,రాష్ట్రంలో దారుణ పరిస్థితులు వున్నాయని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులకి పాల్పడుతున్నారని,ప్రభుత్వం విధానాలను ప్రశ్నించకూడ దని,ఖండించకూడదని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడితే రాష్ట్ర పార్టీ కార్యాలయంపై దేవినేని అవినాష్ దాడి చేస్తాడని,ఆస్తుల విధ్వంసంతో పాటు వ్యక్తులను గాయపరుస్తాడని అవినాష్ కి, అతని తండ్రికి రాజకీయ భిక్ష పెట్టింది తెలుగుదేశం పార్టీఅని,ఆ విషయం మర్చిపోయి, ఉన్మాదిగా ప్రవర్తించాడని విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కేశినేని శివనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తూర్పు నియోజకవర్గం 3వ డివిజన్ లో రామచంద్రనగర్, కరెన్సీనగర్, సుబ్బారావు నగర్ కాలనీ వాసులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేశినేని శివనాథ్,తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ అవినాష్ జరిపిన రాష్ట్ర పార్టీ కార్యాలయం దాడిలో ఈ డివిజన్ లో వుంటున్న బద్రి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడని,అదృష్టం బాగుండి ప్రాణాలతో భయపడ్డాడని,పార్టీ కార్యాలయంలో బద్రి, చంద్రబాబు నాయుడు ముఖ్య సమాచారం రీసెర్చ్ చేసి అందించేవాడని తెలిపారు.అలాగే చెన్నుపాటి గాంధీ కూడా ఈ దుర్మార్గులు జరిపిన దాడిలో కన్నుకోల్పో యారని,విధ్వంసం అంటే అవినాష్,అభివృద్ధి అంటే గద్దె రామ్మోహన్ అని,30 ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తూ,ఎలాంటి అవినీతి మరక లేని నాయకుడు, నిత్యం ప్రజల మధ్య వుండే గద్దె ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.శాంతిని, అభివృద్ధిని కోరుకునే వ్యక్తి గద్దె రామ్మోహన్ అయితే,వినాశనం,విధ్వంసం కాంక్షించే వ్యక్తి అవినాష్అని,ఈ వ్యక్తి కి తోడు మరో వ్యక్తి ఇక్కడ వున్నాడని,రెండు సార్లు టిడిపి ఎంపి గెలిపించిందని,మొదటి సారి టిక్కెట్ ఇచ్చినప్పుడు చంద్రబాబు ని దేవుడు అన్నాడని,రెండో సారి టిక్కెట్ ఇచ్చి గెలిపించినప్పుడు అసలైన వికృతి చేష్టలు, ద్వంద వైఖరి బయటపడ్డాయని పేర్కొన్నారు.ఈ దుర్మార్గ నాయకులు ప్రజా జీవితంలో వుండకూడదని,ఈ ఎన్నికలే వారికి చివర ఎన్నికలు కావాలని, ప్రజలందరూ వారికి బుద్ధికి చెప్పాలని తెలిపారు.ఈ ఎలక్షన్స్ లో చాలా ముఖ్యమని,ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, వేయించాలని,చంద్రబాబు ను ముఖ్యమంత్రి కావటం, ఆయనకు అవసరం కాదని,రాష్ట్రానికి అవసరమని,రేపు మీరు వేయబోయే ఓటు రాష్ట్ర భవిష్యత్తు కోసం, యువత భవిత కోసం అని, దృష్టిలో పెట్టుకోవా లన్నారు. అత్యధిక మెజారిటీతో మూడోసారి ఎమ్మెల్యేగా గద్దె రామ్మోహన్ ని గెలిపించాలని శివనాథ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు బొప్పన భవనకుమార్, నాలుగో డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబ శివరావు , మూడో డివిజన్ ప్రెసిడెంట్ బాబురావు , బొమ్మినేని ప్రసాద్, గోగుల రమేష్ , సురేష్ , ఈశ్వర రావు గొల్లపూడి నాగేశ్వరరావు, ఉమ్మడి గురు ప్రసాద్ , గురు బాబు తదితర టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాడు నేడు ఏనాటికైనా.. బడుగులకు గొడుగు వంటిది తెలుగుదేశం పార్టీనే

- **గుడివాడ టిడిపి కార్యాలయం లో జరిగిన టిడిపి బీసీ సెల్ సమావేశంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి వెనిగండ్ల రాము.**
- **బీసీల సత్తా ఏంటో ప్రభుత్వానికి చూపిస్తాం: టిడిపి బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నెరుసు కాశీ**



**గుడివాడ, మేజర్ న్యూస్:** నాడు.. నేడు.. ఏనాటికైనా.. బడుగులకు గొడుగు వంటిది తెలుగుదేశం పార్టీనేనని టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వెనిగండ్ల రాము తెలిపారు. గుడివాడ టిడిపి కార్యాలయంలో టిడిపి బీసీ సెల్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము మాట్లాడుతూ బీసీల డిక్లరేషన్ దేశంలోనే చరిత్రాత్మకం అన్నారు. బీసీ డిక్లరేషన్ అమల్లోకి వస్తే బడుగుల జీవితాలు సమూలంగా మారిపోతాయని తెలిపారు. చేతి వృత్తిదారులకు, కుల వృత్తి దారులకు ఎంతో ప్రోత్సాహం లభిస్తుందన్నారు. బీసీ డిక్లరేషన్ ద్వారా గుడివాడ నియోజకవర్గానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని ప్రకటించారు. బీసీ డిక్లరేషన్ ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేయాలంటూ సభ్యులు తీర్మానించారు. ఈ సందర్భంగా జిల్లా బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ ప్రజల్లోకి తీసుకువెళ్లి, ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని బీసీ సోదరులకు వివరించాలని చెప్పారు. ప్రతి బీసీ సోదరుడు టిడిపి జనసేన బిజెపి కూటమికి మద్దతుగా నిలవాలన్నారు. టిడిపి బిసి సెల్ జిల్లాఅధ్యక్షుడు నెరుసు కాశీ మాట్లాడుతూ కృష్ణా జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన పర్యటిస్తూ బీసీ డిక్లరేషన్ ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రత్యేక బృందాలుగా త్వరలో జిల్లా పర్యటనలు చేపడుతామని చెప్పారు. కృష్ణాజిల్లాలో బీసీల సత్తా ఏంటో ప్రభుత్వానికి రుచి చూపిస్తామన్నారు. బీసీ సెల్ సమావేశంలో గుడివాడ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు అంగడాల శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు, కృష్ణాజిల్లా పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు, కృష్ణ జిల్లా బీసీ నాయకులు బచ్చుల బోసు బాబు, నందివాడ మండల పార్టీ అధ్యక్షులు సన్యాసిరావు, మాజీ కౌన్సిలర్ వసంతవాడ దుర్గారావు, గుడివాడ నియోజకవర్గ యువత అధ్యక్షులు గోవాడ శివ, నున్న పృథివి తేజ్, జిల్లా నాయకులు సొంటి నాగేశ్వరావు, రజక కన్వీనర్ కోడూరు ప్రభు, కళింగ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, టిడిపి బీసీ సెల్ నాయకులు అంగడాల వీర్రాజు, గోపి, సొంటి రామకృష్ణ. పాలగాని కిష్టయ్య. తుమ్మలపల్లి సర్పంచి రాధాకృష్ణ. టౌన్ మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి. టౌన్ సెక్రెటరీ గొర్ల శ్రీలక్ష్మి. రామదేని వేణుబాబు.మజ్జాడ నాగరాజు. పాండు. రెడ్డి షణ్ముఖం. యార్లగడ్డ ప్రసాదరావు. లోయ విజయ్. దేవాది నాగేశ్వరావు. వంగపండు ఆదినారాయణ. గోపాలకృష్ణ. దేవేంద్రుడు. వంశి. సూరిబాబు. రాజు. పెద్ద సంఖ్యలో బీసీ సంఘీయులు పాల్గొన్నారు.

## టీటీడీ కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన సామినేని

### 3.5 కోట్ల రూపాయలతో కళ్యాణ మండపం నిర్మాణం



**జగ్గయ్యపేట, మార్చి 16, మేజర్ న్యూస్:** పట్టణంలోని తొర్రగుంటపాలెం నందు 3.5 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన టిటిడి కళ్యాణ మండపాన్ని రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్య పేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో టిటిడి కళ్యాణమండపం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. దశాబ్దాలుగా టిటిడి కళ్యాణమండపం లేక ఎంతో ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజల కోసం తాను 2008లో స్థలాన్ని సేకరించి శంకుస్థాపన చేయడం జరిగిందని మళ్లీ నేను 2019లో అధికారంలోకి వచ్చాక నిధులు మంజూరు చేయించి ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. 2008 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న శ్రీరామ్ తాతయ్య ఎమ్మెల్యేగా చంద్రబాబు సీఎంగా ఉన్నప్పటికీ టిటిడి కళ్యాణమండపం నిర్మించుకోకపోవడం బాధాకరమన్నారు. పట్టణ ప్రజల పట్ల ఏమాత్రం బాధ్యత లేకుండా వ్యవహరించడం ఈ సంఘటన రుజువు చేస్తుందన్నారు. ఇదే కాకుండా పలు అభివృద్ధి విషయాల్లో నిర్లక్ష్యం వ్యవహరించారని తెలిపారు. తాను అధికారంలోకి వచ్చాక సుమారు 2000 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. మరలా మీరు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఉదయభాను అన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి - దోవ గోవర్ధన్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల ఆవశ్యకతను తెలియచేసే ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని కృష్ణాజిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దోవ గోవర్ధన్ శనివారం ఓ ప్రకటనలో కోరారు . ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు అవనిగడ్డ స్టేట్ బ్యాంక్ రోడ్ లోని A1 ఏసీ ఫంక్షన్ హాల్ జరిగే ఈ కార్యక్రమంలో వెనుకబడిన వర్గాల ఐక్యతపై సమాలోచన అనంతరం ఐక్య కార్యాచరణ పై ప్రకటన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు బీసీ సంఘం నాయకులు, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్, టి ఎస్ ఆర్ గ్రూప్ అధినేత, తిరుపతి శ్రీనివాసరావు, అవనిగడ్డ నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల ముఖ్య నాయకులు పాల్గొంటారని వెనుకబడిన వర్గాల నేతలు ముఖ్య కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## ప్రజాగళానికి వేలాదిగా తరలిరావాలి



తెనాలి,మేజర్ న్యూస్: నేడు చిలకలూరిపేటలో టిడిపి,బీజేపీ,జనసేన ఉమ్మడి కార్యక్రమంలో భాగంగా జరిగే ప్రజాగళం భహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు,జనసేన అధినేత అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొంటారని దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా ఈ సభ జరగనుందని టిడిపి నేతలు అన్నారు.స్థానిక టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సూచనలతో ఆ పార్టీ నేతలు విలేఖర్ల సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి వార్డు,గ్రామ టిడిపి, బీజేపీ,జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు తప్పక పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కేశన కోటేశ్వరరావు,జొన్నాదుల మహేష్, కాపూరి చంద్రమోహన్, మల్లవరపు విజయ్,చాట్రగడ్డ ఆంజనేయులు, అక్కిసెట్టి వెంకటేశ్వరరావు, కావేటి వేణు, విజయ్, గోపి, శివకేశవులు, బల్లా రమేష్, యోహాను, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బిజెపి జనసేన బలపరిచిన మచిలీపట్నం నియోజవర్గ మిత్రపక్షాల అభ్యర్థి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్..** నియోజవర్గ బిజెపి ముఖ్య నాయకులతో సమావేశం స్థానిక రామానాయుడు పేట బిజెపి కార్యాలయం నందు జరిగిన సమావేశం లో బిజెపి నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏలో జనసేన టిడిపి మిత్రపక్షమైనందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పొత్తు ధర్మంలో భాగంగా బిజెపి కార్యకర్తలు నాయకులు రవీంద్ర విజయం కోసం పూర్తి సమయం ఇచ్చి పనిచేయాలని ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం దుర్మార్గమైన పరిపాలన సాగించిందని ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మనందరం కలిసికట్టుగా వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని కోరారు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఈ దేశానికి ఈ రాష్ట్రానికి నరేంద్ర మోడీ సారథ్యంలో అభివృద్ధి పథంలో నడుస్తుందని రేపు జరగబోయే చిలకలూరిపేటలో ప్రజాగళం బహిరంగ సభను సమిష్టిగా విజయవంతం చేయాలని, ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు పంతం వెంకట గజేంద్రరావు సోడిశెట్టి బాలాజీ రావు, అయోధ్య రాము, తోట రంగనాథ్కొ ప్పాల రాము, సిహెచ్ పద్మరాజు, బొర్రా రాధ పద్మజ సింగ్ శ్రీను అంజనాదేవి అమ్మాజీ ఇతరులు రవీంద్ర అభినందన కార్యక్రమం లో పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకి ఘనంగా నివాళులు అర్పించిన. పి రాజబాబు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు శనివారం స్థానిక క్యాంపు కార్యాలయం (కలెక్టర్ బంగ్లా) లో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయులని కొనియాడారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి గీతాబాయి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్,తదితరులు పాల్గొన్నారు

## పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు

**కెయూ రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు**



**మచిలీపట్నం మేజర్ న్యూస్** కృష్ణా విశ్వవిద్యాలయం: భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు అని కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కె.శోభన్‌బాబు కొనియాడారు.అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భముగా ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యములో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్ట్రార్ మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెచప్పుడు ను ప్రపంచానికి చాటి ఆంధ్ర రాష్ట్ర సాధనకు ఆయన చేసిన త్యాగం జాతి మరువదన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య కె సుందర కృష్ణ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాంబాబు, ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డా శ్రావణి, ఆచార్య ఎన్ ఉష, ఆచార్య మారుతి, సహ ఆచార్యులు డా నవీన లావణ్య లత, డా వీర బ్రహ్మచారి, సహాయ ఆచార్యులు డా రామ శేఖర్ రెడ్డి, డా పద్మజ, డా ఎం బాబూ రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు స్వరూపా, రవి, శేష రెడ్డి, కవిత, గోపి, శాంతి కృపా తదితరులు ప్రసంగించారు.

## ఎన్నికల నియమావళిని విధిగా పాటించాలి తహసిల్దార్ పి రత్నం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** 2024 సాధారణ ఎన్నికల నియమావళి శనివారం మూడు గంటల నుండి అమలులోకి రావడంతో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని విధిగా పాటించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి తహసిల్దార్ పెదకాకాని పి రత్నం పేర్కొన్నారు రెవెన్యూ అధికారులు వారి పరిధిలో గల 1 ప్రభుత్వ ఆస్తుల పై వున్న రాజకీయ నాయకుల పోస్టర్లు, కటౌట్ లు, హోర్డింగ్ లు, గోడ రాతలు, పార్టీల జండాలు, తదితరాలను 24 గంటల లోగ తొలగించాలి. 2. బస్సు స్టాండ్, రైల్వే స్టేషన్ లు, రైల్వే బ్రిడ్జ్ లు, రోడ్లు, హైవే బ్రిడ్జ్ లు, ప్రభుత్వ బస్సు లు, విద్యుత్ స్తంబాలు, బహిరంగ ప%ళి%ప్రదేశాల లో వున్న రాజకీయ నాయకుల పోస్టర్లు, కటౌట్ లు, హోర్డింగ్ లు, గోడ రాతలు పార్టీల జండాల వంటి వాటిని 48 గంటల లోగ తీసి వేయాలి 3. ప్రైవేట్ స్థలముల లో వున్నా అనధికార రాజకీయ ప్రకటనలు 72 గంటల లోగ తొలగించ వలసినదిగా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ పెదకాకాని తహశీల్దార్ పి రత్నం ఆదేశించారు మండలము లోని అన్ని పొలిటికల్ పార్టీల రాజకీయ నాయకులు మండలము లోని అందరు ప్రజలు 2024-సాధారణ ఎన్నికలు స్వేచ్ఛగా మరియు నిష్పక్షాపాతముగా నిర్వహించడానికి సహకరించ వలసినదిగా ఆయన కోరారు

# వైద్య వృత్తినే దైవంగా భావించి నిస్వార్థంగా సేవలందించా.. అవకాశం ఇస్తే ప్రజా సేవకుడిగా నిరూపించుకుంటా: బందరు పార్లమెంటు వైసీపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్





- **వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి నానితో కలిసి గుడివాడలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్.**
- **వేలాదిగా పాల్గొన్న నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజానీకం**
- **ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యేగా నేనూ నూటికి నూరు శాతం గెలిచి తీరుతాం: కొడాలి నాని.**

**గుడివాడ, మేజర్ న్యూస్:** వైద్య వృత్తినే దైవంగా భావించి నిస్వార్ధంగా సేవలందించా.. అవకాశం ఇస్తే ప్రజా సేవకుడిగా నిరూపించుకుంటానంటూ బందరు పార్లమెంటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ పేర్కొన్నారు. వైసీపీ గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి నానితో కలిసి గుడివాడలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. వేలాదిగా తరలి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు సర్వమత ప్రార్థనలు నిర్వహించి పార్టీ కార్యాలయాన్ని ప్రంభించారు. ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యేగా నేనూ నూటికి నూరు శాతం గెలిచి తీరుతామని ఎమ్మెల్యే కొడాలి నాని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల ఆశీస్సులు, పైన ఉన్న భగవంతుడు దీవెనలు మాపై ఉండాలని చేతులెత్తి ప్రార్థిస్తున్నామంటూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. క్యాన్సర్ వైద్యుడిగా సుదీర్ఘ కాలం ప్రజల కోసం నిజాయితీగా పనిచేశానని, ప్రజల ఆశీస్సులతో ప్రజా సేవకుడుగానూ అంతే స్థాయిలో సేవలందిస్తానని ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ చెప్పడంతోనే కార్యకర్తలు, అభిమానులు కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా ముస్లిం మత సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే నాని, చంద్రశేఖర్ ను మైనార్టీ పెద్దలు సత్కరించారు. నూతన కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన సర్వమత ప్రార్థనల్లో ఇరువురు నాయకులు పాల్గొని, మత పెద్దలు, వేద పండితులు, దైవ సేవకుల వద్ద ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ప్రాంగణంలోని గదుల్లో ఎమ్మెల్యే నాని, సింహాద్రి చంద్రశేఖర్ వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ వైసీపీ గెలుపుకు ఎన్నికల కార్యాలయం నుండి పనిచేస్తామన్నారు. మంచి వ్యక్తి, సేవా తత్పరుడు అయినా సింహాద్రి చంద్రశేఖర్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం సంతోషకరమన్నారు. దేవుడు దీవెనలు, ప్రజల ఆశీస్సులతో నూటికి నూరు శాతం ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యేగా నేను గెలిచి తీరతామని కొడాలి నాని పేర్కొన్నారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రాన్ని, జిల్లా సీఎం జగన్ ఎంతో ముందుకు తీసుకెళ్లారని ఎమ్మెల్యే నాని కొనియాడారు. గత ప్రభుత్వాలు శంకుస్థాపనలకే పరిమితమైన పోర్టును పూర్తి చేసామని, జిల్లాకు మెడికల్ కాలేజీ తీసుకు వచ్చామని ఆయన తెలియచేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం చేసిన మేలు, మంచిని చెబుతూ రాబోయే రోజుల్లో చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల ఆశీస్సులు, పైన ఉన్న భగవంతుడు దీవెనలు మాపై ఉండాలని చేతులెత్తి ప్రార్థిస్తునన్నారు. ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలోని వైసీపీ నాయకులందరితో కలిసి పని చేస్తానన్నారు. కొడాలి నానితో కలిసి పని చేయడం ఎంతో సంతోషంగా ఉందని చంద్రశేఖర్ పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరూ, సీఎం జగన్ కోసం, మా కోసం ప్రార్థించాలని విజ్ఞప్తి చేశారు. కార్యాలయా ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొడాలి చిన్ని, వైసిపి నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ వైసీపీ అధ్యక్షులు గొర్ల శ్రీను, వైసిపి జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, జడ్పిటిసిలు గొల్ల రామకృష్ణ, ఎంపీపీ గద్దె పుష్ప రాణి, కందుల దుర్గా కుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, ఎంపీపీ పేయ్యల ఆదాం, వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, వైసీపీ గుడివాడ నియోజకవర్గ పరిధిలోని గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు అభిమానులు, సచివాలయ కన్వీనర్ లు, గృహ సారథులు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 2023 అక్టోబర్ 1 తరువాత జన్మించిన వారికి జనన నమోదు ధృవపత్రం తప్పనిసరి

## జిల్లా కలెక్టర్ లిపి రాజబాబు



**మచిలీపట్నం మేజర్ న్యూస్** 2023 అక్టోబర్ 1 తరువాత జన్మించిన వారికి జనన నమోదు ధృవపత్రం తప్పనిసరని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రూప్- 1 సర్వీసెస్ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, ఉపాధి హామీ, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు.స్థానిక క్యాంపు కార్యాలయం(కలెక్టర్ బంగ్లా)నుండి జిల్లా కలెక్టర్ సిఎస్ గారి విసిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనన, మరణ నమోదు (సవరణ) చట్టం 2023 గత ఏడాది అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చిందన్నారు. దీని ప్రకారం 2023 అక్టోబర్ 1 తరువాత జన్మించిన వారు పాఠశాలల్లో అడ్మిషన్లు, ఆధార్ నమోదు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్ట్ , ఓటు హక్కు నమోదు, వివాహ నమోదు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకాలు వంటి వాటికి జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ఇప్పటివరకు నిర్వహించిన 281 క్యాంపుల్లో ఒక్కో క్యాంపులో సరాసరి 468 మందికి ఓపి వైద్య సేవలు అందించి రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నట్లు తెలిపారు. మొత్తం 1,31,585 మందికి ఒపి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు.జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడతలో 3,028 మందికి ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందించి నట్లు తెలిపారు.జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి. గీతాబాయి, డ్వామా పిడి జివి. సూర్యనారాయణ, ఎస్ఈ పి ఆర్ విజయకుమారి, తదితర అధికారులు పాల్గొన్నారు



## తుమ్మలపాలెంలో విద్యుత్ షాట్ సర్క్యూట్

**ఇబ్రహీంపట్నం మండలం:** తుమ్మలపాలెం గ్రామంలో శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సుమారు 20 లక్షల రూపాయలకుపైగా ఆస్తినష్టం సంభవించింది. వివరాల్లోకి వెళితే పింతాడి శ్రీనివాసరావు కు చెందిన పెయింట్ వర్క్ షాపులో విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగింది. కాగా విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సంఘటనా స్థలానికి స్వయంగా వెళ్లి పరిశీలించారు. అగ్నిమాపక సిబ్బందితో మాట్లాడి ఎంత మేర నష్టం వాటిల్లిందో అడిగి తెలుసుకున్నారు. బాధితుడు శ్రీనివాసరావును పరామర్శించి మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన నేతలు రంగినేని నరేంద్ర బాబు, తాడికొండ రామకృష్ణ, పోలిసెట్టి తేజ, చెల్లు గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం ఎన్నికలవేళ ప్రజల వద్దకు వచ్చే నాయకులకు గుణపాఠం తప్పదు





- టీడీపీ జనసేన బీజేపీ కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరిన యువత
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము

**గుడివాడ, మేజర్ న్యూస్:** ఓట్ల కోసం ఎన్నికలవేళ ప్రజల వద్దకు వచ్చే నాయకులకు గుణపాఠం తప్పదని టీడీపీ గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్ల రాము హెచ్చరించారు. గుడివాడ రూరల్ మండలం సిరిచింతల గ్రామానికి చెందిన 100 మంది యువకులకు శనివారం టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి వెనిగండ్ల రాము టిడిపిలోకి ఆహ్వానించారు. టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వెనిగండ్ల రాము మాట్లాడుతూ అధికార మదంతో ఇన్నాళ్లు మిరిసి పడిన వ్యక్తులు నేటి నుండి నేల మీదకు వస్తారన్నారు. గుడివాడలో గెలిచేది నేనే ఇది ఖాయం, ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తప్పక అమలు చేసి తీరుతానని అభయమిచ్చారు. చిలకలూరిపేట సభతో టిడిపి జనసేన బిజెపి కూటమి సత్తా ఏంటో ప్రపంచానికి తెలుస్తుంది. ఐదేళ్లపాటు ప్రజలను గాలికి వదిలేసి నేడు మాయ మాటలు చెప్పేందుకు వచ్చే నాయకులను చొక్కా పట్టుకొని ప్రజలు నిలదీయాలని కోరారు. బీసీ, ఎస్సీ ,ఎస్టి ,మైనార్టీ, యువత, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల ప్రజలు దుర్మార్గ వైసిపి పాలనపై విరక్తితో ఉన్నారు. ఎన్నికల ముఖచిత్రం విడుదల కావడంతో, టిడిపి కూటమికు మద్దతు తెలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. నేడు పార్టీలో చేరిన యువత విశ్రమించకూడదు, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. గుడివాడలో రాము గెలుపే లక్ష్యంగా తామంతా పనిచేస్తామంటూ పార్టీలో చేరిన యువత ముక్త కంఠంతో నినదించారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో వినయ్ కుమార్ రెడ్డి, కుమ్మిలి సతీష్, గానుగుల భరత్, గణపతి, మహేష్,లక్ష్మణ్ శర్మ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మండల అధ్యక్షుడు వాసే మురళి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం: ఇద్దరు మృతి

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు 16వ నంబర్ జాతీయ రహదారి నెత్తురోడింది. పొత్తూరు సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం... గుంటూరు నుంచి ప్రైవేట్ ట్రావెలర్ బస్సు చిలకలూరిపేట వైపు వెళ్తోంది. బస్సు పొత్తూరు గ్రామానికి సమీపిస్తున్న సమయంలో వక్ర మార్గంలో ప్రయాణిస్తున్న ఆటో ఒక్కసారిగా బస్సును ఎదురుగా ఢీకొంది. సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇరువురు వ్యక్తులు అక్కడే చనిపోయారు. గుంటూరు మండలం వెంగళాయపాలెం గాంధీ బొమ్మ సెంటర్ కు చెందిన ఎర్రయ్య (45), విజయవాడకు చెందిన ఈపూరి వెంకటేశ్వరరావు లుగా పోలీసులు గుర్తించారు. విషయం తెలిసిన వెంటనే నల్లపాడు స్టేషన్ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లారు. మృతదేహాలను వెంటనే ప్రభుత్వ వైద్యశాల శవాగారానికి తరలించారు. ప్రమాదం వల్ల జాతీయ రహదారిపై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నల్లపాడు పోలీస్ స్టేషన్ సిఐ నరేష్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మద్యం మత్తు వల్లే ఆటో డ్రైవర్ ఎక్స్ప్రెస్ హైవే పై వక్ర మార్గంలో నడిపినట్లు పోలీసులు విచారణల తేలింది.

**పెట్రోలింగ్ పోలీసులు ఎక్కడ...!**

ఇటీవల కాలంలో తరచుగా జాతీయ రహదారిపై ప్రమాదాలు వరుసగా జరుగుతున్నాయి. విధుల్లో ఉన్న పోలీస్ పెట్రోలింగ్ సిబ్బంది అలసత్వంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. దీనికి ఉదాహరణగా వక్రమార్గంలో వస్తున్న ఆటోను గుర్తించకపోవడమే నని చెప్పవచ్చు. పెట్రోలింగ్ సిబ్బంది నిత్యం జాతీయ



రహదారిపై పహారాకాస్తూ వాహనాల రాకపోకలను, కదలికలను గుర్తించాల్సి ఉంది. వక్రమార్గంలో వస్తున్న ఆటోను సిబ్బంది గుర్తించకపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం ప్రైవేటు ట్రావెలర్ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. ఆ సమయంలో కూడా పెట్రోలింగ్ సిబ్బంది ఉన్నతాధికారులకు సరైన సమాచారం ఇవ్వలేదని... నిర్లక్ష్యంగా వ్యవహరించారనే విమర్శలు ఉన్నాయి. సిబ్బంది ఏదో మొక్కు విధులు నిర్వహిస్తూ... రహదారి కింద హోటల్లు వద్ద కాలక్షేపం చేస్తున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న సిబ్బందిని మార్చి... కొత్త వారికి అవకాశం ఇస్తే సమర్థవంతంగా విధులు నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# గెలిపించండి మరింత అభివృద్ధి చేస్తా...

## పెడన వైసిపి ఇన్చార్జ్ ఉప్పాల రాము



**కృత్తివెన్ను మార్చి 16, మేజర్ న్యూస్:** రాబోయే ఎన్నికల్లో మీరందరూ ఆదరించి అఖండ విజయాన్ని అందిస్తే మరింత అభివృద్ధిని అందించేందుకు సిద్ధంగా ఉన్నానని పెడన వైసీపీ ఇన్చార్జ్ ఉప్పాల రాము అన్నారు. శనివారం మండల పరిధిలోని మాట్లం పంచాయతీలో ప్రజా దీవెన కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారికతో కలిసి ప్రారంభించారు. తొలుత సుమారు 45 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం గడపగడపకు వెళుతూ రాబోయే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని తమ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి విజయాన్ని అందించాలని కోరారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం లో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడం జరిగిందని మరలా ఓటు వేసి విజయాన్ని అందిస్తే మరింత అభివృద్ధి చేసి అగ్రగామిగా ఉంచుతానని హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు చెప్పే మోసపు మాటలు నమ్మకుండా నమ్మకానికి నిలువెత్తు రూపం జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేసే విధంగా అందరు కృషి చేయాలని కోరారు. గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో రాము దంపతులకు పెద్ద ఎత్తున గ్రామస్తులు స్వాగత సత్కారాలు చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పిన్నింటి మహేష్, వైస్ ఎంపీపీ రేవు సత్యనారాయణ, వైసీపీ మండల కన్వీనర్ వైదాని వెంకటరాజు, సచివాలయాల కన్వీనర్ కొక్కిలిగడ్డ బాపూజీ, ఎస్సీ సెల్ కన్వీనర్ పాలపర్తి జాన్ రత్నం, కొమల్లపూడి సొసైటీ బ్యాంక్ ప్రెసిడెంట్ కూనసాని లక్ష్మోజీ, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జెల్లా భూపతి, కృత్తివెన్ను ఎంపీటీసీ విజయలక్ష్మి, మండల మహిళా కన్వీనర్ జన్యవులు ఝాన్సీ నాయకులు ఈదాజాన్ కిషోర్, తిరుమని ఏడుకొండలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వాలంటీర్ల సమావేశం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాలు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా పొన్నూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ శనివారం వెనిగండ్ల మైత్రి కళ్యాణ మండపంలో వాలంటీర్లతో సమావేశం నిర్వహించడం చట్ట విరుద్ధమని పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ ఆరోపించారు ఎలాంటి ప్రభుత్వ హోదా లేకుండా ప్రభుత్వ వాలంటీర్లతో సమావేశం నిర్వహించి ఎన్నికలలో లబ్ధి పొందాలని అంబటి మురళీకృష్ణ ఈ చర్యకు పూనుకున్నారని ఉన్నతాధికారులు స్పందించి ఈ సమావేశంపై చర్యలు తీసుకోవాలని సమావేశానికి సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని పెద్దకాకాని మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వలివేటి మురళీకృష్ణ వినతి పత్రాన్ని అందజేశారు

## రాజకీయాల్లో యువత ప్రధాన పాత్ర పోషించాలి: జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ

**గుడివాడ నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా అల్లూరి హేమంత్ కుమార్ ను ప్రకటిస్తూ నిర్ణయం.**



**గుడివాడ, మేజర్ న్యూస్:** రాజకీయాల్లో యువత ప్రధాన పాత్ర పోషించాలని కోరుకుంటు, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు శ్రీ వి.వి. లక్ష్మీ నారాయణ (మాజీ జె.డి., సీ.బీ.ఐ.) గారి ఆదేశాలు మేరకు గుడివాడ అసెంబ్లీ ఇంచార్జి గా మరియు గుడివాడ నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా అల్లూరి హేమంత్ కుమార్ ను ప్రకటిస్తు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పోతిన వెంకట రామారావు గారు ఉత్తర్వులను అందచేశారు. యువతను రాజకీయాలు వైపు ప్రోత్సహించే కార్యక్రమంలో భాగం గా మన గుడివాడ కి చెందిన విద్యావంతుడు, యువ న్యాయవాది, సామాజిక కార్యకర్తగా చురుకైనా వ్యక్తి శ్రీ అల్లూరి హేమంత్ కుమార్ కు పార్టీ పెద్దలు అవకాశం ఇచ్చారు. ఎన్టీయార్ జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీమతి బి.సత్య వసుంధర, లీగల్ సెల్ ప్రెసిడెంట్ నాయర్, శ్రీధర దక్షిణామూర్తి, టి.సాయి, పవన్ కళ్యాణ్, ఎ.అరవింద్, పాల్గొన్నారు.

## పట్టణంలో రాజకీయ బ్యానర్లు పోటోలు తొలగింపూ



**నందిగామ, మార్చి 16 , మేజర్ న్యూస్:** శనివారం ఎన్నికల కోడ్ అమలు లోకి రాగానే నందిగామ ఆర్డీవో రవీంద్ర రావు ,మున్సిపల్ కమిషనర్ హేమమాలిని దగ్గరుండి పట్టణంలో వివిధ రాజకీయ పార్టీల కు సంబంధించిన బ్యానర్లను తొలగింపూ చర్యలు చేపట్టారు .గాంధీ సెంటర్ లోని లీడర్స్ పార్క్ లోని పలు విగ్రహాలు కనబడకుండా తెల్లటి వస్త్రాలతో కప్పివేశారు. మున్సిపల్ కమిషనర్ దగ్గరుండి మున్సిపల్ సిబ్బంది ద్వారా వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన బ్యానర్లను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ హేమమాలిని మాట్లాడుతూ ఈరోజు శనివారం సాయంత్రం నాలుగు గంటల నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది .ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్లు ఫోటోలు తొలగించామని, నందిగామ అర్బన్ కు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారిగా సురేష్ ను నియమించారని, నందిగామ అర్బన్ కు సంబంధించి ప్రజలు ఎటువంటి ఫిర్యాదులు చేయాలనుకున్న పురపాలక సంఘఅధికారులకు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నామ్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామనితెలిపారు.

# బాల్యాన్ని విషతుల్యం చేస్తున్న సామాజిక మాధ్యమాలు




గుంటూరు, మేజర్ న్యూస్: నేడు సామాజిక మాధ్యమాలకు అలవాటు పడుతున విద్యార్థుల సంఖ్య నానాటికి పెరిగిపోతుంది అని, దీని వల్ల వారి జీవితం విషతుల్య అవుతున్నది అని కృష్ణ గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు టీ. కల్పలత రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆంధ్రా లూథరన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ స్పందన ఈద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఏ.ఎల్ బిఈడి కళాశాలలో శనివారం సామాజిక మాధ్యమాల వ్యసన నియంత్రణ ఉపాధ్యాయులు తీసుకోవలసిన జాగ్రత్తలు దిశా నిర్దేశం మార్గదర్శకాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టి . కల్పలత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ పై అధిక ఆసక్తి కనపరుస్తూ వారి భవిష్యత్తును ప్రశ్నార్ధకంగా మార్చుకుంటున్నారని అన్నారు. సామాజిక మాధ్యమాలలో పనికిమాలిన ఆటలు చిత్రాలకు బానిస కావ డం వలన వారి విద్యాప్రగతి కుం టి పడిపోవడం ఏకాగ్రత లోపం లాంటివి ఉత్పనం ఆవుతున్నాయని అన్నారు. నేటి సమాజంలో ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు తప్పనిసరిగా సేల్ ఫోన్ పిల్లలకు దూరంగా ఉంచాలని అందుకు ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించవలసిన అవసరత ఎంతైనా ఉందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం.ఎస్తేరు సునీల మాట్లాడుతూ విద్యార్థులను అధిక శాతం సెల్ ఫోన్ లకు బానిసలు కావడం వలన వారి విద్యా ప్రమాణాలు కూడా తగ్గిపోతున్నాయని అందువల్లనే భావి భారత పౌరుల ఉజ్వల భవిష్యత్తుపై ఆలోచన చేసి అవగహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. హైదరాబాదుకు చెందిన క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ అంజన్ కుమార్ డాక్టర్ డి శ్రీనివాస్ మాట్లాడుతూ సెల్ ఫోన్ కి బానిసలు అయిన పిల్లల తరగతి ప్రవర్తన లోపాలు ఎలా గుర్తించాలి వారి ప్రవర్తన సరి చేసుకోవడానికి తీసుకోవలసిన పద్ధతులను పలు ఉదాహరణలతో వివరించారు. అలాగే కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పాల్ రత్నాకర్ మాట్లాడుతూ స్పందన ఈద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఈద శామ్యూల్ రెడ్డి, డైరెక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలను పిల్లలను చావు వైపు ఆత్మహత్య వైపునకు ప్రేరేపించే విధంగా ఉంటాయని వివరించారు. ముగింపు కార్యక్రమములో పాల్గొన్న ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ నేటి సమాజంలో అత్యంత ప్రాముఖ్యమైన సమాజాన్ని పట్టిపీడిస్తూ విద్యా ప్రమాణాలను దూరం చేస్తూన సామాజిక సమస్యపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రత్యూష సుబ్బారావు, డాక్టర్ డి నాగచంద్రిక, మేనేజర్ ఎస్ అబ్రహం వెస్లీ, అధ్యాపకులు ఎం వినయ్, వి శేఖర్ బాబు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గాయత్రీ మహిళా సంగీత సన్మండలి వార్షికోత్సవాలు ప్రారంభం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గాయత్రీ మహిళా సంగీత సన్మండలి 27వ వార్షిక మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా జరిగిన సభకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ టి. సూర్యకాంతం అధ్యక్షత వహించారు. సభలో వీరఘంటం లలితా చంద్రశేఖర్, ఆలయకమిటీ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, పద్మశ్రీ డాక్టర్ అన్నవరపు రామస్వామి, సంస్థ ప్రధాన కార్యదర్శి యం.వై. శేషరాణి, ఉపాధ్యక్షులు డాక్టర్ రాజరాజేశ్వరి, యం. మీనాక్షి,




పి. లలితాదేవి, కార్యదర్శి మంగాదేవి, ఉపకార్యదర్శి యం. మాధవీకృష్ణ, డాక్టర్ సుమిత్రా, యం. గిరిజా, కోశాధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొని సంగీత విద్వాంసులు పారుపల్లి ఫల్గుణ్ ఘనంగా సత్కా రించారు. సభానంతరం జరిగిన శాస్త్రీయ సంగీత కచేరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. నైవేలి శ్రీరంజని సంతానం గోపాలం తమ గాత్రధా రణలో పలు వాగ్గేయ కార కీర్తనల ను శ్రావ్యంగా ఆలపించారు. వయోలిన్‌పై శాయిరక్షిత్, మృదం గంపై పారుపల్లి సుబ్బరాయ ఫల్గుణ్ వాయిద్య సహకారం అందించారు.

# వృద్ధులకు చీరల పంపిణీ చేస్తున్న సైదయ్య



రెంటచింతల మేజర్ న్యూస్ : రెంటచింతల మండలంలో స్థానిక రాములవారి గుడి దగ్గర అమరజీ పొట్టి శ్రీరాములు 124 వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు , వై ఆర్ ఎస్ హై స్కూల్ కరస్పాండెంట్ ఏచూరి వెంకట సైదయ్య మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పొలం మాలవేసి నివాళులర్పించారు, అనంతరం ఎంపీపీ పాముల సంపూర్ణ,మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరి ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ స్వాతంత్ర్యోద్యమ కాలంలోనే ప్రత్యేక ఆంధ్ర ఉద్యమానికి పునాదులు పడినా సుదీర్ఘ కాల నిరాహార దీక్షతో తన జీవితం బలిదానం చేసి అమరజీవిగా నిలిచిన పొట్టి శ్రీరాములు తెలుగుజాతి కీర్తి కిరీటమన్నారు. మహాత్ముని అడుగుజాడల్లో నడిచి జాతీయ ఉద్యమంలో పాల్గొన్న శ్రీరాములు వంటి స్వాతంత్ర్య సమరయోధులను గౌరవించటం అందరి బాధ్యతయన్నారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి నెల్లూరు జిల్లాకు అమరజీవి పొట్టి శ్రీరాములు నామకరణం చేసి ఆయన పేరు చిరస్మరణీయం చేసి గౌరవించారన్నారు. తండ్రి అడుగుజాడల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్ నడుస్తూ పొట్టి శ్రీరాములు పట్ల ఎనలేని గౌరవాన్ని కనబరుస్తూ శ్రీరాములు జయంతి,వర్ధంతి కార్యక్రమాలను ప్రతి జిల్లాలో అధికారికంగా జరపాలని ఆదేశాలిచ్చిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకునే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య నేత ఏచూరి వెంకటసైదయ్యకు ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పూజల వెంకట్రామయ్య, నాళం పెద్దబాబు, నారాయణపురం శ్రీనివాసరావు, గుంటక కాశిరెడ్డి, గాదె మర్రెడ్డి, గుండా రాము , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,

# వాలంటీర్లను దూరంగా ఉంచాల్సిందే

గుంటూరు, మేజర్ న్యూస్ : వాలంటీర్లే మా సైన్యం.. వాలంటీర్లు కూడా వైకాపా కార్యకర్తలే. మా విజయంలో వారిదే కీలక కీలక పాత్ర అంటూ ఆ పార్టీ నాయకులు పలు సందర్భాల్లో ప్రగల్భాలు పలికారు. కానీ, వారి ఆశలపై నీళ్లు చల్లుతూ కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో వాలంటీర్లు, కాంట్రాక్టు సిబ్బందిని ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉంచాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మరోమారు స్పష్టం చేశారు. శనివారం దిల్లీలో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన సందర్భంగా ఆయన ఈమేరకు వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా సైతం మీడియాతో మాట్లాడుతూ.. ఇదే అంశంపై స్పష్టత ఇచ్చారు. సీఈసీ ఆదేశాల మేరకు వాలంటీర్లు ఎక్కడా ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు వీల్లేదన్నారు. సచివాలయ ఉద్యోగుల్లో ఒకరిని ఎన్నికల విధుల్లో వాడుకునేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. కేవలం వారిని ఇంకు వేసేందుకు మాత్రమే వినియోగిస్తామన్నారు. దీనిపై ఇప్పటికే ఈసీఐ మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. ఉపాధ్యాయులు లేకుండా ఏపీలో ఎన్నికలే జరగవని, వారిని ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తామని తెలిపారు.

# వైభవంగా ముగిసిన బ్రహ్మోత్సవములు



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక మారుతీనగర్ మారుతీదేవాలయ 38వ వార్షిక బ్రహ్మోత్సవములు శనివారం అత్యంత వైభవంగా ముగిశాయి. మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి. హనుమత్ రుద్రయాగం, చండీయాగం, గణపతి హెూమాలను నిర్వహించి, పూర్ణాహుతి జరిగింది. సామూహిక తులసీ పూజలు వేదపండితుల ఆధ్వర్యంలో అలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు దంపతులచే సామూహిక కళ్యాణం నిర్వహించారు. గోపూజ, కుమారి పూజ, సువాసిని పూజ నిర్వహిచారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యుడు కొగ్రపాటి రామారావు, జనచైతన్య పక్షాన శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటి కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

# ఎర్రబాలెంలో సునీత ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆర్కే

మంగళగిరి రూరల్ మేజర్ న్యూస్ : జర్నలిస్ట్ నాయుడు నాగరాజు ఆధ్వర్యంలో మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఎర్రబాలెం సెంటర్లో ఏర్పాటు చేసిన సునీత ప్యూ రిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి.(ఆర్కే) శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సునీత ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ నందు కేవలం 5 రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్ ను అందజేయటం అభినందనీయమని అన్నారు.వైఎస్ఆర్ సీపీ నాయకులు గుండాల శ్రీనివాసరావు, దానబోయిన నాగయ్య, రేమిణిశెట్టి గోపి, ఎస్.కే గౌస్, శ్రీనివాసమ్మ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర పరీక్షా శిబిరం



చల్లపల్లి మేజర్ న్యూస్ : చల్లపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక లయన్స్ మల్టీపర్పస్ సర్వీస్ సెంటర్లో ఉచిత నేత్రపరీక్షా శిబిరం జరిగింది. డాక్టర్ వెంకట్రావ్ 52 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి 15మందికి ఐఓఎల్ ఆపరేషన్లు అవసరమని నిర్ధారించగా, వారిని గూడూరు సాయి నేత్ర వైద్యాలయంకు పంపారు. లయన్స్ ముఖ్యులు దుబ్బుల సాంబశివరావు ఆర్థిక సహకారంతో జరిగిన శిబిరాన్ని లయన్స్ పెద్దలు నర్రా సాయిబాబు, కొల్లిపర నాగ పోతురాజు, తగిరిశ సాంబశివరావు, ఏఎన్ఆర్కె.ప్రసాద్, వరదా హరిగోపాలు పాల్గొని పర్యవేక్షించారు.

# శ్రీరాములుకు నివాళులు



చల్లపల్లి మేజర్ న్యూస్ : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని చల్లపల్లి శ్రీఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి సంఘ అధ్యక్షులు అన్నవరపు పాండురంగారావు పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు అని స్మరించుకున్నారు. వారి జీవితచరిత్రను భావితరాలకు తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వరదా హరిగోపాల్, కోశాధికారి తమ్మన సతీష్కుమార్, మారుతి,సాంబ, శ్రీను, రాజశేఖర్, సురేష్, నరేంద్ర, కళ్యాణమండపం అధ్యక్షులు కొల్లిపర మధు తదితరులు పాల్గొన్నారు.

## కేసినేని నానికు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ హసీనా కరీముల్లా దంపతులు



**నందిగామ, మార్చి 16, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శనివారం ప్రకటించిన విజయవాడ పార్లమెంట్ స్థానానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని నాని పేరు ప్రకటించడంతో పార్లమెంట్ నాయకులు షేక్ కరీముల్లా వారి సతీమణి డాక్టర్ హసీనా బేగం విజయవాడ కేశినేని భవన్లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలు విషయాలపై రాజకీయ చర్చ నిర్వహించారు.

## నగరంపాలెం సిఐగా లోకనాథం బాధ్యతలు



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరంపాలెం సిఐగా చమళ్ళ లోకనాథం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐ గా పనిచేస్తున్న నరేష్ కుమార్ నల్లపాడు స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ నేపధ్యంలో ఒంగోలు పిటిసిలో సిఐగా పనిచేస్తున్న లోకనాథం ను నగరం పాలెం కు నియమిస్తూ ఐజి పాలరాజు ఉత్తర్వులు జారీ చేశారు. 2009 బ్యాచ్ కి చెందిన లోకనాథం ఎస్సైగా మాచవరం అడవులదీవి నరసరావుపేట టౌన్ 1%ఐ%2 స్టేషన్లో పనిచేశారు. అనంతరం 2023లో ఒంగోలు పిటిసిలో పని చేస్తూ ఉండగా సిఐగా పదోన్నతి పొందారు. సిఐగా బాధ్యతను చేపట్టటం మొదటిసారి అని...స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణపై దృష్టి సాధిస్తానని ఈ సందర్భంగా సిఐ విలేకరులకు వివరించారు.

## పోలీస్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన "అమరజీవి" పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీ హనుమంతు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అదనపు ఎస్పీ వెంకటేశ్వర రావు తదితరులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు సెబ్ ఏఎస్పి వెంకటేశ్వర రావు, ఏఆర్ డి ఎస్ పి శాంత కుమార్, ఆర్ ఐలు శ్రీహరి రెడ్డి, బ్రహ్మానందం, స్వర్ణ లత, డి పి ఓ, ఎ ఒ ఓ వెంకటేశ్వర రావు, మినిస్టీరియల్ సిబ్బంది ఇతర ముఖ్య అధికారులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమం

### సూపర్వైజర్ పద్మజ

**బొల్లాపల్లి, మేజర్ న్యూస్:** మండలం పరిధిలో వెల్లటూరు అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ పద్మజ పోషకాహార పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తల్లులు గురించి పౌష్టికాహారం గురించి తలలకు అవగాహన కల్పించారు తల్లులు బాలింతలు గర్భిణీలు అంగన్వాడి కేంద్రం అందించే పౌష్టికాహారం సరైన సమయానికి తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని మాట్లాడారు. అలాగే వేసవి కాలంలో ఎండల తీవ్రత గురించి జాగ్రత్త తెలియపరిచారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె మాట్లాడారు .కార్యక్రమంలో బాలింతలు గర్భవతులు పిల్లలు ఆయాలు టీచర్లు పాల్గొన్నారు.

# శ్రీరామ కోటి మహోత్సవాలు ప్రారంభం

**నందిగామ, మార్చి 16, మేజర్ న్యూస్:** దీపారాధన చేయటం వల్ల మానవాళి జీవితాల్లో సకల శుభాలు కలుగుతాయని శృంగేరి విరూపాక్ష పీఠాధిపతులు శ్రీ గంభీరనంద భారతి స్వామీజీ పేర్కొన్నారు. నందిగామ పట్టణం లో వేంచేసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో 71 వ శ్రీరామ కోటి మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి, శ్రీ సీతారామ నామ సంకీర్తన సంఘం అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు పోరేపల్లి సాయిబాబు, దుద్దు నాగేశ్వరరావు, పులిపాటి శ్రీనివాసరావు సంఘ సభ్యుల పర్యవేక్షణలోమేళ తాళాలు మంగళ వాయిద్యాలతో శ్రీ రామకోటి మహా గ్రంథాల ఊరేగింపు, ఆలయంలోని సీతారామచంద్ర స్వామి మూలవర్లకు విశేష అర్చనలు జరిగాయి, ఉత్సవాలను ప్రారంభించిన గంభీరానంద భారతి స్వామి భక్తులకు అనుగ్రహవాసం చేశారు, ప్రతి ఒక్కరూ హిందూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని, ధర్మ రక్షకుడు వేద పురుషుడు సీతారామచంద్రుల రామాయణ మహా గ్రంథాన్ని ప్రతి ఒక్కరూ పారాయణం చేస్తే దేశం సుఖశాంతులతో పాడిపంటలతో వర్ధిల్లుతుందని తెలిపారు, వేద పండితులు దీవి అధ్యక్షదాచార్యులు, పరాశరం పవన్ కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో ఆలయంలోని పూలతో అలంకరించిన కళ్యాణ వేదికపై వైఖానస సాంప్రదాయ పద్ధతిలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీనివాస స్వామి ఉత్సవామూర్తులకు దివ్య కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు.



# సీఎం జగన్ పై ప్రజలందరూ పూర్తి విశ్వాసంతో ఉన్నారు

## వైసీపీ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్





- ఎమ్మెల్యే కొడాలి నాని, వైసీపీ ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ సమక్షంలో వైసీపీలో భారీగా చేరిన ముస్లిం మైనార్టీలు
- పార్టీ కండువాలు కప్పి టిడిపి, జనసేన మైనార్టీ నేతలను వైసీపీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నాని, సింహాద్రి చంద్రశేఖర్.

**గుడివాడ, మేజర్ న్యూస్:** సీఎం జగన్ పై ప్రజలందరూ పూర్తి విశ్వాసంతో ఉన్నారని వైసీపీ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే కొడాలి నాని, వైసీపీ ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ సమక్షంలో ముస్లిం మైనార్టీలు శనివారం వైసీపీలో భారీగా చేరారు. టిడిపి, జనసేన మైనార్టీ నేతలకు పార్టీ కండువాలు కప్పివైసీపీలోకి ఆహ్వానించారు. వచ్చేఎన్నికల్లో మాకు భగవంతుడు దీవెనలు, ప్రజల ఆశీస్సులు నిండుగా ఉన్నాయని గెలుపు వైసీపీ దేనని ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. వైసీపీలో చేరిన వారిలో ఎండి మతిన్, జనసేన మహిళా నేత షేక్ దిల్దార్ నాయకత్వంలో వందమంది మైనార్టీ మహిళలు, యువత ఎమ్మెల్యే కొడాలి నాని, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర రావు సమక్షంలో వైసీపీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే నాని, చంద్రశేఖర్ ను వారు గజ మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ సీఎం జగన్ ప్రభుత్వం చేసిన మంచి, అభివృద్ధిని చూసి అన్ని వర్గాల ప్రజానీకం వైసీపీకి మద్దతు తెలుపుతున్నారన్నారు. అధికార దాహంతో ప్రతిపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొడుతూ, రాష్ట్రంలోని పేద వర్గాలన్నీ వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా నిలబడి భారీ మెజార్టీలతో గెలిపించాలని కొడాలి నాని పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాసంలో పెద్ద ఎత్తున మైనార్టీ సోదరులు వైసీపీలో చేరడం శుభ పరిణామం అని ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు రజాక్ బాషా, ఫజల్, అలీ బేగ్, రిజ్వాన్ షరీఫ్, ఖాజ ఎండి సాలెహా, మున్నా, పెద్ద సంఖ్యలో మైనార్టీ మహిళలు, యువత పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఫ్యాన్ ముక్కలవ్వడం ఖాయం - వెనిగండ్ల రాము

**గుడివాడ, మేజర్ న్యూస్:** వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఫ్యాన్ ముక్కలవ్వడం ఖాయమని టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. వచ్చేసార్వత్రిక ఎన్నికలపై వెనిగండ్ల రాము పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కోడ్ రావడంతో ఈ రోజుతో రాష్ట్ర ప్రజలకు రాక్షస పాలన నుండి విముక్తి కలిగిందన్నారు. మరో 45 రోజుల్లో ప్రజలందరికీ స్వేచ్ఛ లభిస్తుంది, జగన్ రెడ్డిని ఇంటికి పంపేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. గుడివాడ ప్రజల ఆకాంక్షలు కూడా త్వరలోనే తీరబోతున్నాయని, స్వేచ్ఛా గుడివాడను రూపొందించుకునేందుకు అందరూ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కొడాలి నాని మట్టి మాఫియా, పేకాట క్లబ్బులు, బెట్టింగ్ మాఫియా, గంజాయి బ్యాచ్ జైలుకెళ్లడం ఖాయమని చెప్పారు. గుడివాడలో 20 ఏళ్ల రాక్షస పాలన అంతంలో నేను పాలు పంచుకోవడం తనకు దేవుడిచ్చిన గొప్ప వరం. గుడివాడ ప్రజలకు నువెన్ని మాయమాటలు చెప్పిన,ఎన్ని జిమ్మిక్కులు చేసినా నమ్మే రోజులు పోయాయి. జగన్ రెడ్డి ఐదేళ్ల విధ్వంసక, విద్వేష పాలనతో రాష్ట్రాన్ని అన్ని విధాల సర్వనాశనం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన 28 పథకాలు, బీసీలకు చెందిన 30 పథకాలు, మైనార్టీలకు చెందిన 11 పథకాలు, రద్దుచేసి వందలాది మందిపై మారణ హోమం సృష్టించిన, ని దుర్మార్గ పాలనకు ముగింపు పలికే సమయం ఈరోజుతో మొదలైంది. ఐదేళ్లలో మ్యానిఫెస్టోలోని 30శాతం హామీలను కూడా అమలు చేయకుండా, అన్ని వర్గాలను వంచించిన నిన్ను , ప్రజలు శాశ్వతంగా రాజకీయ సమాధి చేయడం ఖాయం. జగన్ రెడ్డికి ఓటు వెయ్యొద్దని, రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లెలే చెబుతుందన్నారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచే కాదు, ఈ రాష్ట్రం నుండి కూడా ప్రజలు వైసీపీని తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని రాము హెచ్చరించారు.



# టీటీడీ కల్యాణ మండపాన్ని ప్రారంభించిన సామినేని



జగ్గయ్యపేట, మేజర్ న్యూస్: పట్టణంలోని తొర్ర గుంటపాలెం నందు 3.5 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన టిటిడి కళ్యాణ మండపాన్ని రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్య పేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఉద యభాను మాట్లా డుతూ ముఖ్య మంత్రి జగన్మో హన్ రెడ్డి సహకారంతో టిటిడి కళ్యా ణమండపం ప్రారంభించుకోవ డం సంతోషంగా ఉందన్నారు. దశాబ్దాలుగా టిటిడి కళ్యాణమం డపం లేక ఎంతో ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజల కోసం తాను 2008లో స్థలాన్ని సేకరించి శంకుస్థాపన చేయడం జరిగిందని మళ్లీ నేను 2019లో అధికారంలోకి వచ్చాక నిధులు మంజూరు చేయించి ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. 2008 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న శ్రీరామ్ తాతయ్య ఎమ్మెల్యేగా చంద్రబాబు సీఎంగా ఉన్నప్పటికీ టిటిడి కళ్యాణ మండపం నిర్మించుకోక పోవడం బాధాకరమన్నా రు. పట్టణ ప్రజల పట్ల ఏమాత్రం బాధ్యత లేకుండా వ్యవహరించడం ఈ సంఘటన రుజువు చేస్తుందన్నారు. ఇదే కాకుండా పలు అభివృద్ధి విషయాల్లో నిర్లక్ష్యం వ్యవహరించా రని తెలిపారు. తాను అధికారంలోకి వచ్చాక సుమారు 2000 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. మరలా మీరు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఉదయభాను అన్నారు.

# మండల గ్రామాల్లో కదం తొక్కిన సిఐఎస్ఎఫ్ సాయుధ జవాన్లు

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలం లోని పెనుమూలి ,మంచికలపూడి ,దుగ్గిరాల గ్రామాల్లో శనివారం సిఐఎస్ఎఫ్ సాయుధ దళాలు కవాతు నిర్వహించారు .ముఖ్యంగా రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రజలు తమ ఓటును సక్రమంగా వినియోగించుకునేందుకు గ్రామాల్లో కవాతు నిర్వహించినట్లు ఎస్సై బి మహేంద్ర తెలిపారు. మహేంద్ర ఆధ్వర్యంలో పోలీసు బలగాలు సిబ్బందితో గ్రామ వీధుల్లో కదం తొక్కుతూ నడుచుకుంటూ వెళ్లి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేంద్ర మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా దుగ్గిరాల



మండలంలోని గ్రామాల్లో కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామాల్లోని ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేం దుకు కవాతు జరపడం జరిగిందన్నారు .ఉదయం 9 గంటల నుంచి 12:00 వరకు గ్రామాల్లో కవాతు నిర్వహించటం జరిగిందన్నారు. ఇప్పటికే మండలం లోని అన్ని గ్రామాల్లో సిఐఎస్ఎఫ్. సాయి దళాలు కవాతు నిర్వహించ డం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ సురేష్, ప్రసాద్, గోపి, కృష్ణ పాల్గొన్నారు.

# దుగ్గిరాలలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ ..దుగ్గిరాల గ్రామంలోని రైలుపేట వంతెన వద్ద అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు .మండల ఆర్యవైశ్య సంఘం దుగ్గిరాల దోస్త్ వన్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వంతెన వద్ద శ్రీరాములు మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాల. లువేసి ఘనంగా నివాళులర్పిం చారు .ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు చుండూరు ఉమామహే శ్వరరావు మాట్లాడుతూ దుగ్గిరాల లో ఆర్యవైశ్య సంఘం సేవా సంస్థలు రాజకీయ పార్టీలతో కలిసి పొట్టి శ్రీరాములు 124 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. 58 రోజులు పాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు చేసిన వ్యక్తి అమర జీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు .రానున్న రోజుల్లో ఆయన ఖ్యాతిని గుర్తించి అమరావతిలో స్మారక స్తూపం ఏర్పాటు చేయాలన్నారు .తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధనకర్త పొట్టి శ్రీరాములు జయంతిని జరుపుకోవడం ఎంతో ఆనందదా యకమన్నారు .ఆనాడు ఆమరణ నిరాహారదీక్ష చేసి తెలుగు రాష్ట్రం ఏర్పాటుచేసిన మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య అధ్యక్షులు తోపాటు తెలుగుదేశం పార్టీ లక్ష్మణ రావు ,శివ ,తదితరులు.. పాల్గొన్నారు

# అయోధ్య తరహాలో అమరావతి నిర్మించాలి

రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, 'అయోధ్య నిర్మితమైనంత వేగంగా అమరావతి కూడా నిర్మాణం జరగాలి.' అని టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. టిడిపి, బిజెపి, జనసేన మూడు పార్టీల ఉమ్మడి సమావేశం గుంటూరులోని స్థానిక మౌర్య ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఏపీని పున: నిర్మించుకోవాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల రీత్యా పొత్తులో భాగంగా కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఎలాంటి అరమరికలు లేకుండా పనిచేయాలని కార్యకర్తలను ఉద్దేశించి ఆయన సూచించారు. అనంతరం డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ మూడు శక్తివంతమైన, సామర్థ్యం గల పార్టీలు ఏర్పరచిన సభ అంటే ఎంత శక్తిదాయకంగా ఉంటుందో ఈ సమావేశాన్ని చూస్తే అర్థమవుతోందని ఆయన తెలిపారు. అమరావతి వంటి ప్రతిష్టాత్మకమైన నగర నిర్మాణానికి బిజెపి సహకారం కూడా కావాలని ఆయన కోరారు. అలాగే బిజెపి జాతీయ



ప్రధాన కార్యదర్శి వినోద్ ఆవిడే మాట్లాడుతూ త్వరలో ఏపీకి వైసిపి విముక్తి కలుగుతుందని, నేడు జరగబోయే 'ప్రజాగళం' సభను విజయవంతం చేయాలని ప్రజలను ఆయన కోరారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ కోసం మూడు పార్టీలు కలిసి ఎన్నికలలో పోటీకి సిద్ధమయ్యాయని తెలిపారు. కూటమి విజయానికి 'తొలి అడుగు' గా నేడు నరేంద్ర మోడీ హాజరు కాబోయే 'ప్రజాగళం' సభ నాంది పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి జనసేన టిడిపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్, గుంటూరు పశ్చిమ టిడిపి అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి, గుంటూరు తూర్పు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మహమ్మద్ నసీర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోవెలమూడి రవీంద్రబాబు(నాని) తదితరులు పాల్గొన్నారు. పెమ్మసాని ఆధ్వర్యంలో చేరికలు టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పై వైసీపీ నాయకుల్లో నమ్మకం నానాటికి పెరుగుతుంది. ఆయన ఆధ్వర్యంలో టిడిపిలో చేరే వారి సంఖ్య ఎప్పటికప్పుడు పెరుగుతుండడంతో క్రమంగా నియోజకవర్గాల వారీగా వైసిపి ఖాళీ అవుతుంది. తాడికొండ మండలం రావెల గ్రామానికి చెందిన మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మినేని రామ చంద్రరావు ఆధ్వర్యంలో 600 కుటుంబాలు నేడు టిడిపిలో చేరాయి.

# అమరజీవి ఆదర్శం కావాలి

గుంటూరు, మేజర్ న్యూస్ : ఒక ధృఢ సంకల్పం కలిగిన వ్యక్తి ఎంత దూరం అయినా వెళ్లగలరు అనడానికి పొట్టిశ్రీరాములు ఒక నిదర్శనం అని టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పొట్టి శ్రీరాములు 124 వ జయంతి సందర్భంగా గుంటూరులోని హిందూ కళాశాల కూడలి వద్ద గల విగ్రహానికి శనివారం ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి తరం రాజకీయ నాయకులు ఆ అమరజీవిని చూసి చాలా నేర్చుకోవాలని తెలిపారు. అనంతరం గుంటూరు వెస్ట్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలి అన్నారు. కార్యక్రమంలో గుంటూరు వెస్ట్ టీడీపీ ఇన్చార్జి కోవెలమూడి రవీంద్ర బాబు(నాని), ఆరో డివిజన్ కార్పొరేటర్ పోతురాజు సమత తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి అరాచకపాలన అంతమైంది



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలుకానున్న నేపథ్యంలో రాష్ట్రంలో గత ఐదేళ్లుగా సాగుతున్న వైసీపీ అరాచకపాలన అంతం అయిందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుతోటలోని 60 అడుగుల రోడ్డులోని గాజు గ్లాసు దిమ్మె వద్ద బాణాసంచా కాలుస్తూ ... స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడైతే వైసీపీ ప్రభుత్వం కొలువుతీరిందో...ముఖ్యమంత్రి గా జగన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారో ఆ క్షణం నుంచి రాష్ట్రానికి దరిద్రం పట్టుకుందన్నారు. వైసీపీ అకృత్యాలతో ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారన్నారు. ప్రజలిచ్చిన అధికారంతో వైసీపీ నేతలు కన్నుమిన్ను కానకుండా ఎన్నో దూరాగతాలకు , దాష్టీకాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా జగన్ రెడ్డి శాడిజానికి రాష్ట్రంలోని ప్రతీఒక్కరూ నరకాన్ని చవిచూసారని, ఎంతోమంది రాష్ట్రం వదిలిపెట్టి వలసలు వెళ్లిపోయారన్నారు. ఈ వైసీపీ దుష్పరిపాలన ఎప్పుడు అంతమవుతుందా అని ప్రజలంతా వేయి కళ్లతో ఎదురుచూసారన్నారు. ఈ రోజుతో అన్ని వర్గాల ప్రజలు హాయిగా ఊపిరి పీల్చు కుంటారని, కంటి నిండా నిద్రపోతారని ఆళ్ళ హరి అన్నారు. మే 13 న జరగనున్న ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని ఎన్నుకొని వైసీపీ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నించుకుందామని ప్రజలకు ఆళ్ళ హరి విజ్ఞప్తి చేసారు. రెల్లి యువత అధ్యక్షుడు సోమి ఉదయ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్, గడ్డం రోశయ్య, మెహబూబ్ బాషా, కోలా అంజి , షేక్ నాజర్ వలి, నందూరి స్వామి, శెట్టి శ్రీను, దాసరి రాము, కుమారస్వామి, బద్రిశెట్టి రాంబాబు, దాసరి రాము తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులు భోజనం ప్లేట్ లు పంపిణీ



జగ్గయ్యపేట మండలం, మేజర్ న్యూస్ : ధర్మవరప్పాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కసుకుర్తి మంగతాయమ్మ సౌజన్యంతో పాఠశాల విద్యార్థులకు 12 వేల రూపాయలు విలువైన భోజనం చేయుటకు వినియోగించే స్టీలు కంచాలు, స్టీలు గిన్నేలను మండల విద్యాశాఖాధికారి ఎల్ చిట్టిబాబు విద్యార్థులు కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ చిట్టిబాబు మాట్లాడుతూ విద్యార్థులు శ్రేయస్సు దృష్ట్యా, సంక్షేమం దృష్టి లో ఉంచుకొని మధ్యాహ్నం భోజనం చేయుటకు స్టీలు కంచా లు, స్టీలు గిన్నేలను అందజేసిన ప్రధానోపాధ్యాయిని కసుకుర్తి మంగతాయమ్మ ను అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకోని మీ పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మణి హుస్సేన్, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ధారావత్ తావురియ, పూర్వ ధర్మవరప్పాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా పనిచేసిన ప్రధానోపా ధ్యాయులు నేలవల్లి.రమేష్ బాబు, లాహెూరి.హనుమంతు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు టీవి సుజాత,దయామణి, వసంత,పల్లవి, ఉపాధ్యాయులు పర్చా లక్ష్మణరావు, బాలాజీ మాస్టారు, సీఆర్పీ రమాదేవి పాల్గొన్నారు.

## ప్రజాగళం బహిరంగ సభను విజయవంతం



గుంటూరు మేజర్ న్యూస్ : గుంటూరు తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్‌లిసమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ నేడు చిలకలూరిపేట బొప్పూడిలో టీడీపీ బీజేపీ జనసేన పార్టీల ఉమ్మడి బహిరంగ సభ ప్రజాగళంకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, నారా చంద్రబాబు నాయుడు ,పవన్ కళ్యాణ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం ఒక్కటిగా ఏర్పడి జగన్ రెడ్డిని తరిమికొట్టడానికి ఏకమవుతున్నారని ఈ సభకి తూర్పు నియోజకవర్గం నుండి వేలాదిగా తరలిరావాలని ఈ బహిరంగ సభను టీడీపీ బీజేపీ జనసేన నాయకులు కార్యకర్తలు బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రాయపాటిని కలిసిన నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : టిడిపి సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు రాయపాటి సాంబశివరావుని గుంటూరు తూర్పు నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి నసీర్ శనివారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు, తనకు మద్దతు ఇచ్చి గెలిపించాల్సిందిగా రాయపాటిని కోరారు.

## అష్టలక్ష్మి ఆలయ బ్రహ్మోత్సవములు ప్రారంభం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక అరండల్‌పేట అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ 29వ వార్షిక బ్రహ్మోత్సవములు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి. గోపూజ, కలశారాధన, గణపతి పూజ, శ్రీ సిద్ధి, బుద్ధి సమేత గణపతి స్వామి కళ్యాణం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు మర్రిపేట ప్రసాద్ పర్యవేక్షించారు.

## ఆశయ సాధన కోసంప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆశయ సాధనకు తన ప్రాణాన్ని తృణప్రాయంగా పెట్టిన పొట్టి శ్రీరాములు అమరజీవిగా నిలిచి పోయారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి శ్రీయుత జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అమరజీవి పొట్టిశ్రీరాములు గారి విగ్రహానికి శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణ్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూదన్ రావు లు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మీడియా వారితో మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆశయ సాధకుడన్నారు. తెలుగు ప్రజలకు ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని శాంతియుతంగా నిరాహారదీక్ష చేసి ప్రాణ త్యాగం చేశారన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడానికి మూల పురుషుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు నేటి యువతకు ఆదర్శప్రాయుడన్నారు.

# ప్రజాసంక్షేమం కోసమే 3పార్టీల కలయిక - పిడుగురాళ్ళ మాధవి

గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమం కోసం రాష్ట్రంలో సాగుతున్న అరాచక జెసిబి పాలనను అంతమొందించేందుకే టిడిపి, జనసేన, బిజెపిలు ఎన్నికల పోత్తు పెట్టుకున్నాయని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) పేర్కొన్నారు. శనివారం గుంటూరు జిల్లా టిడిపి కార్యలయంలో పశ్చిమ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం, గుంటూరు పశ్చిమ నియోజవర్గ టీడీపీ అభ్యర్థి పిడుగురాళ్ల (గల్లా) మాధవి గారితో నియోజకర్గ టీడీపీ నేతల పరిచయ కార్యక్రమం మరియు చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడిలో జరగబోయే నరేంద్ర మోడీ గారు, నారా చంద్రబాబు నాయుడు గారు, పవన్ కళ్యాణ్ గారి "ప్రజాగళం" సభకు నియోజకవర్గం నుండి జనసమీకరణ చేసి విజయవంతం చేయుట కొరకు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర (నానీ), పిడుగురాళ్ళ మాధవి మాట్లడుతూ... రాష్ట్రంలో అభివృద్ధి జాడ లేని అరాచక పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన తెలిపారు. అభివృద్ధి పరంగా 20 ఏళ్ళు వెనక్కి పోయిన



రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు తమ పార్టీ అటు బిజెపితోను ఇటు జనసేనతో ఎన్నికల పొత్తు పెట్టుకుందని వివరించారు. చంద్రబాబు సమర్థత పై నమ్మకంతో బిజెపి పెద్దలు ఎన్నికల పొత్తుకు ముందుకు వచ్చారని, కేంద్రంలో జాతీయ పార్టీతో పొత్తు వల్ల రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుందని భావించిన చంద్రబాబు నాయుడు బిజెపితో ఎన్నికల పొత్తుకు ముందుకు వచ్చారని తెలిపారు. రాష్ట్ర అభ్యున్నతి కోసం, తెలుగు ప్రజల సంక్షేమం, తెలుగుదేశం పార్టీ చేస్తున్న మహా యజ్ఞానికి అటు బిజెపి జనసేన కూడా కలిసి రావడం సంతోషకరమన్నారు. తమ మూడు పార్టీల పొత్తు ఎంతో చారిత్రాత్మకం అని రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో భారీ స్థాయిలో మెజార్టీ సాధించి టిడిపి, జనసేన,బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 17 చిలకలూ రిపేటలో జరిగే మూడు పార్టీల భారీ బహిరంగ సభకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, ప్రధాని మోడీ, జనసేనాని పవన్ కళ్యాణ్‌లు హాజరుకానున్నారని ఈ సభకు గన్నవరం నియోజకవర్గంలోని టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గల్లా మాధవిని పశ్చిమలో గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేసి, గెలిపించి చంద్రబాబు నాయుడుకి బహుమతి ఇవ్వాలని కోవెలమూడి రవీంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశిలకులు సింహాద్రి కనకాచారి మరియు పార్టీ నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో నిష్పక్షపాతంగా సార్వత్రిక ఎన్నికలు నిర్వహణ - వేణుగోపాల్ రెడ్డి వెల్లడి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలో నిస్పక్షపాతంగా సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు జరిగేలా అధికారులు పకడ్భందిగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వీసీ సమావేశమందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళి పై రిటర్నింగ్ అధికారులు, ఎన్ఫోర్స్మెంట్ ఎజెన్సీల నోడల్ అధికారులు, జిల్లా, రెవెన్యూ, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నాల్గవ విడతలో లోక్ సభకు, శాసనసభకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిషన్ శనివారం షెడ్యూల్ ప్రకటించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయటం జరుగుతుందని, ఏప్రిల్ 25 నామినేషన్ల స్వీకరణకు తుదిగడువని, ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన జరుగుతుందన్నారు. ఏప్రిల్ 29న నామినేషన్ల ఉపసంహరణ గడువని, మే 13వ తేదిన ఎన్నికలు జరుగుతాయని, జూన్ 4వ తేది ఓట్లు లెక్కింపు జరుగుతుందన్నారు. షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ఓట్లు లెక్కింపు జరిగే జూన్ 4వ తేదిన ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్త నియమావళి అమల్లో ఉంటుందన్నారు. ప్రభుత్వ భవనాలు, కార్యాలయాల్లో ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి సహా మంత్రుల ఫొటోలు ఉండరాదని, ఫోటోలతో కూడిన ప్రభుత్వ ప్రకటనలు, అన్ని రకాల వాల్ రైటింగులు, పోస్టర్లు,కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు వంటివన్నీ తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాలు, బస్ స్టాండ్ లు,రైల్వే స్టేషన్లు,రైల్వే,రోడ్డు వంతెనలు, ప్రభుత్వ బస్సులు, విద్యుత్ స్తంభాలు,మున్సిపల్ సమావేశ ప్రదేశాల్లోని అన్ని రకాల రాజకీయ పరమైన అడ్వర్టైజ్మెంట్లు, వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు వంటివన్నీటినీ వెంటనే తొలగించేందుకు స్థానిక సంస్థల అధికారులు చర్యలు తీసుకో వాల న్నారు. అదే విధంగా ఎంపి లేదా ఎంఎల్ఏ నిధులు లేక ఇతర ప్రభుత్వ పథకాల నిధులతో నిర్వహించే వాటర్ ట్యాంకులు, అంబులెన్సులు వంటి వాటిపై ఎంపి,ఎంఎల్ఏలు వంటి ప్రజా ప్రతినిధుల ఫొటోలు తీసివేయాల న్నారు. మంత్రు లు, ప్రజా ప్రతినిధుల పర్యటనలో అధికారులు పాల్గోనరాదన్నారు. ప్రభుత్వ గెస్ట్ హౌస్‌లను కేటాయించరాదని, అన్నింటిని రిటర్నిం గ్ అధికారుల ఆదీనంలోకి తీసుకోవాలన్నారు.అదే విధంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులతో కలసి అధికారుల సమావేశాలు నిర్వహించరాదన్నారు. ఇక నుంచి విద్యుత్, నీటి బిల్లులు తదితర రసీదులపై ప్రజా ప్రతినిధుల ఫొటోలు,సందేశాలు వంటివి లేకుండా ప్రజలకు అందించాలన్నారు. ఎన్నికల విధులతో సంబంధం ఉన్న అధికారులు, సిబ్బందిని బదిలీ చేయడానికి వీలులేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఏ రాజకీయ పార్టీకైనా అనుకూలంగా వ్యవహరించినా లేదా ఆయా పార్టీలు నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా,గిఫ్టులు, ఇతర లబ్దిలు పొందినా అలాంటి వారిపై సిసిఏ నిబంధనలు ప్రకారం ఐపిసి సెక్షన్ 171 మరియు 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 123,129,134,134 (ఎ) నిబంధనలు ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నా రు. జీవిత భాగస్వామి రాజకీయ రంగంలో చురు కుగా ఉన్న అధికారులందరూ ప్రధాన కార్యదర్శి యొక్క నిర్దిష్ట అనుమతితో మినహా ఎన్నికలు పూర్తయ్యే వరకు సెలవుపై లేదా పర్యటనలో వారి ప్రధాన కార్యాలయాన్ని వదిలి వెళ్లకూడదన్నారు. బడ్జెట్ ప్రావిజన్ ఉన్నప్పటికీ నూతన ప్రాజెక్టులు,పథకాల మంజూరు, కన్సిజన్లు,గ్రాంట్లు,హామీలు, శంఖుస్థాపనలు పూర్తిగా నిషేధమని, వర్క్‌ఆర్డర్ ఉన్న క్షేత్ర స్థాయిలో పనులు మొదలు కాని పనులు చేపట్టకూడదని తెలిపారు. ఆరోగ్య సురక్ష క్యాంపులు రాజకీయ నాయకులు చిత్ర పటాలు లేకుండా యధావిధిగా కొనసాగించవచ్చన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమవళి అమలు చేసేందుకు నియమించిన బృందాలు వెంటనే ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ఫార్మేట్ లో ప్రతిరోజు సంబంధిత నివేదికలు నిర్దేశిత సమయంలోపు అందించాలన్నారు. నోడల్ ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరగకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. అనంతరం గ్రూప్ 1 స్క్రీనింగ్ పరీక్ష, పదవతరగతి పరీక్షలపై జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం జిల్లాలో జరిగే గ్రూప్ 1 స్క్రీనింగ్ పరీక్షలు ఏపీపీఎస్సీ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సజావుగా జరిగేలా లైజనింగ్, చీఫ్ సూపరింటెంట్ లు సంబంధిత జిల్లా అధికారులు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు విద్యార్డులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా నిర్వహించాలన్నారు. విద్యాశాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం చీఫ్ సూపరింటెండెట్ లు, కస్టోడియల్ అధికారులు, సంబంధిత అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఎన్నికలు, ఎన్ఫోర్స్మెంట్ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## కోడ్ కూసింది..ఫ్లెక్సీ తొలిగింది



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతల లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల నగారా మోగడంతో కోడ్ అమల్లోకి వచ్చింది. మండలంలో గ్రామాలలో, వెలసిన వివిధ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లు, జెండాలను తొలగించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు రాగా, వారు వెంటనే రంగంలోకి దిగారు.బస్టాండ్ సెంటర్లో ఉన్న ఫ్లెక్సీలను పంచాయతీ సెక్రటరీ కే కోటేశ్వరరావు తొలగిస్తున్నారు,తహసీల్దార్ రామ్మోహన్ రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుకు ఇరువైపులా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వాటిని తొలగించారు. రెంటచింతల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, పార్టీ జెండాలు సిబ్బంది, పంచాయతీ కార్మికులు తొలగిస్తున్నారు. అనుమతులు లేకుండా పార్టీ జెండాలు, బాన్యర్లు ఏర్పాటు చేయవద్దని అధికారులు ఆదేశించారు.

# అభివృద్ధి పనులకు భూమిపూజలు



చల్లపల్లి మేజర్ న్యూస్ : చల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పంచాయతీ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం భూమిపూజ చేశారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబులు పాల్గొని పూజలు చేసి పనులు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో వార్డు సభ్యులు షేక్ సిలార్, మీర్ రిజ్వాన్, ఈవో పీవీ. మాధవేంద్రరరావు, రావులపల్లి పండు, రావి చిట్టి, కోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలు పవన్ ను టచ్ చేయలేవు



గుంటూరు, మేజర్ న్యూస్ : పవన్ ను చాలామంది ప్రలోభ పెట్టాలని చూసారు. ఆ ప్రలోభాలన్నీ పవన్ కు వెంట్రుక తో సమానం.' అని టీడీపీ నాయకులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు రూరల్ ప్రాంతమైన ఏటుకూరు నుంచి ప్రారంభమైన ఎన్నికల పర్యటనలో పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు కలిసి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ పదేళ్ల క్రితం ప్రారంభమైన జనసేనకు కార్యకర్తలు ఊపిరి అయి నిలబడ్డారన్నారు. రాష్ట్రం కష్టాల్లో ఉంటే అడ్డుకున్న మహోన్నత వ్యక్తి పవన్ అని తెలిపారు. ఆయన కుటుంబంలోనే కుల ప్రస్తావన లేని పవన్ పై ఈ వైసీపీ నాయకులు కులాల కుమ్ములాటలు రుద్దాలని చూడటం మూర?త్వమేనని పెమ్మసాని తెలియజేశారు. అనంతరం రామాంజనేయులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ రాక్షస పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందని అన్నారు. పవన్ కళ్యాణ్ ను టచ్ చేయాలంటే ముందు ఆయన అభిమానులను టచ్ చేసే ధైర్యం ఉండాలని తెలిపారు. పర్యటనలో ఆరో డివిజన్ కార్పొరేటర్ పోతురాజు సమత, గోరంట్ల కార్పొరేటర్ ఎర్రమట్టి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# బలంగా ప్రజా గళం.. నాదెండ్ల మనోహర్



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ బంగారు భవిత కోసం... అరాచక రాజకీయాలను రాష్ట్రం నుంచి తరిమేయడమే లక్ష్యంగా కూటమి ఆధ్వర్యంలో ఆదివారం జరగబోయే ప్రజాగళం సభకు ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద ఆదివారం నిర్వహించబోయే ప్రజాగళం బహిరంగసభకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ , టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు హాజరు కానున్న నేపథ్యంలో అన్ని ప్రాంతాల నుంచి మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరానున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ప్రధానమంత్రి మోదీ పాల్గొనబోయే మొదటి సభ కావడంతో మూడు పార్టీలు సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు, అభివృద్ధికీ బాటలు వేసేలా కూటమి అడుగులు వేస్తుంది. ? పకడ్బందీ ఏర్పాట్లు అన్ని ప్రాంతాల వారికి అనువుగా ఉండేలా సభాస్థలి, ప్రదేశం ఉండటంతో భారీగా జనసందోహం తరలిరానుంది. ఇక్కడ ఏర్పాట్లను జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. శనివారం సాయంత్రం సభా ప్రాంగణానికి వెళ్లి వివిధ కమిటీల సభ్యులతో మాట్లాడి సూచనలు ఇచ్చారు. ఏర్పాట్లు విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, వైద్యుల బృందాన్ని తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో తాగునీరు విరివిగా అందేలా చూడాలన్నారు. మీడియా ప్రతినిధులకు ఇబ్బంది లేకుండా, ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు.

# ఎన్నికల అక్రమాలపై స్పందించండి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల అక్రమాలపై వెంటనే స్పందించాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250264 కు మరియు వాట్సాప్ నెంబర్ 8790005577 కి ఫిర్యాదు చేయాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీల కోసం ప్రచారం చేసే ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లపై కఠిన చర్యలు తీసుకునేటట్లు ఎన్నికల అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని దీనికి భిన్నంగా ఏదైనా రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తే ఐపీసీ సెక్షన్ 171, 123 తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 134, 134(ఎ) సెక్షన్ కింద చట్టపరమైన క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. దీనిని వాలంటీర్లకు కూడా వర్తింపజేయాలన్నారు. కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ లో గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందికి ఎన్నికల విధులను పరిమితంగా అప్పజెప్పాలని వాలంటీర్లను పూర్తిగా ఎన్నికలకు దూరంగా ఉంచాలని కోరారు. ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ప్రభుత్వ భవనాలు, ఆస్తులపై ఉన్న కటౌట్స్, బ్యానర్స్, జెండాలను తొలగించాలని కోరారు. చర్చిలు,దేవాలయాలు, మసీదులలో ఎన్నికల ప్రచారం జరపరాదని డబ్బులు,మద్యం లాంటి ప్రలోభాలతో ఓటర్లను ప్రభావితం చేయరాదని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ అన్ని రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు విజ్ఞప్తి చేస్తుంది. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250264 మరియు వాట్సాప్ నెంబర్ 879000 5577 కి అక్రమాలను తెలపాలని వీటిని సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకుని వెళతామని తెలిపారు

# అమల్లోకి ఎన్నికల కోడ్.. ఇంతకీ ఏమిటిదీ..?

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల నగారా మోగింది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడంతో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీన్నే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లేదా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అంటారు. పలు సందర్భాల్లో నేతలు కోడ్ ఉల్లంఘించారంటూ ఈసీకి ఫిర్యాదులు వెళ్తుంటాయి. ఇంతకీ ఏమిటీ కోడ్? ఎందుకు ఇది ముఖ్యం? ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు, నేతలు చేయాల్సినవి, చేయకూడనవి ఏంటనేది ఈ ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిర్దేశిస్తుంది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు గానూ ఎన్నికల సంఘం కొన్ని నియమాలను రూపొందించింది. ఎన్నికల ప్రచారం మొదలుకొని.. పోలింగ్ తేదీ వరకు పార్టీలు, నేతలు ఈ నియామవళికి లోబడి వ్యవహరించాల్సి ఉంటుంది. షెడ్యూల్ ప్రకటించిన తేదీ మొదలు.. ఫలితాలు వెలువడే వరకు ఈ కోడ్ అమల్లో ఉంటుంది. ఏమిటా నియమాలు? కేంద్రంలో గానీ, రాష్ట్రంలో గానీ అధికారంలో ఉన్న పార్టీ ఎన్నికల ప్రచారంలో తన అధికారాన్ని దుర్వినియోగం చేయకూడదు. ఓటర్లను ప్రభావితం చేసేలా విధానపరమైన నిర్ణయాలు, ప్రాజెక్టులు, స్కీములు ప్రకటించకూడదు. అధికారంలో ఉన్న పార్టీ ఎన్నికల్లో గెలుపు కోసం ప్రజాధనాన్ని వినియోగించకూడదు. పత్రికల్లో గానీ, ఇతర మాధ్యమాల్లో గానీ ప్రజాధనంతో ప్రకటనలు ఇవ్వడాన్ని నేరంగా పరిగణిస్తారు. మంత్రులు ఎన్నికల ప్రచారంలో అధికారిక వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదు. ఆ పర్యటనల్లో వారు ప్రభుత్వ అతిథి గృహాల్లో ఉండటానికి వీల్లేదు. బీకన్ లైట్లు కలిగి ఉన్న పైలట్ కార్లు (బుగ్గ కార్లు), తమ ఉనికిని తెలిపేలా సైరన్ ఉన్న వాహనాలను కూడా వాడకూడదు. ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్లలో ఉన్న మంత్రులు, ఇతర రాజకీయ నాయకుల ఫొటోలు, రాజకీయ పార్టీల ప్రస్తావనలు మొదలైనవన్నీ తొలగించాల్సి ఉంటుంది. ఎటువంటి నియామకాలు కూడా చేపట్టకూడదు. రాజకీయ నేతలు ప్రత్యర్థి పనితీరుపై విమర్శలు చేయొచ్చు. కానీ, వ్యక్తిగత దూషణలకు దిగకూడదు. అలాగే, కులం, మతం పేరుతో దూషించి ఎన్నికల్లో లబ్ధి పొందడం నియామావళికి వ్యతిరేకం. దేవాలయాలు, మసీదులు, చర్చిలు.. ఇలా ఏ ప్రార్థనా మందిరాన్ని కూడా ఎన్నికల ప్రచారం కోసం వినియోగించకూడదు. ఓటర్లను ప్రలోభం పెట్టడం, వారిని బెదిరించడం వంటివి కోడ్ ఉల్లంఘన కిందకు వస్తాయి. కులాల మధ్య, మతాల మధ్య, వివిధ భాషలు మాట్లాడే వారి మధ్య చిచ్చు పెట్టడం కోడ్ ఉల్లంఘనే అవుతుంది. రాత్రి 10 తర్వాత బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించాలంటే స్థానిక అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలి. రాజ్యాంగంలోని ఆదర్శాలకు విరుద్ధంగా మ్యానిఫెస్టో ఉండకూడదు. పార్టీలు ఇచ్చే హామీల్లో హేతుబద్ధత ఉండాలి. ఎన్నికల పోలింగ్‌కు 48 గంటల ముందు తమకు ఓటేయాలంటూ ప్రచారం నిర్వహించకూడదు. పోలింగ్‌కు ముందు ఓటర్లను ప్రభావితం చేయూడదన్న ఉద్దేశంతో ఈసీ ఈ నిబంధన విధించింది. పోలింగ్ తేదీ రోజు 100 మీటర్ల పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం కూడా నేరంగా పరిగణిస్తారు. పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్లకు సొంత వాహనాల్లో ఓటర్లను తరలించకూడదు. సాధారణంగా ఎన్నికల్లో డబ్బు ప్రభావం ఎక్కువ. ఎన్నికల సమయంలో పార్టీలు నగదు తరలించడానికి వేర్వేరు మార్గాలను అనుసరిస్తుంటాయి. కోడ్ సమయంలో ఒకవేళ పౌరులు అధిక మొత్తంలో నగదు లేదా విలువైన వస్తువులను తీసుకెళ్లాల్సి వస్తే.. వాటికి సంబంధించిన బిల్లులను వెంట తీసుకెళ్లడం మంచిది.

# తెదేపాలో చేరిన వైకాపా ఎంపీ మాగుంట

గుంటూరు, మేజర్ న్యూస్ : ఒంగోలు వైకాపా ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఆయన కుమారుడు రాఘవరెడ్డి శనివారం తెదేపాలో చేరారు. మంగళగిరిలోని ఎన్టీఆర్‌భవన్‌లో పార్టీ అధినేత చంద్రబాబు కండువాకప్పి మాగుంటను తెదేపాలోకి ఆహ్వానించారు. వీరితో పాటు అద్దంకి వైకాపా నేతలు బాచిన కృష్ణచైతన్య, గరటయ్య, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి తెలుగుదేశంలో చేరారు. మాగుంట రాకతో ప్రకాశం జిల్లా రాజకీయం తిరగబడిందని, దర్శి అభ్యర్థిని కూడా త్వరలో ప్రకటిస్తామని చంద్రబాబు తెలిపారు.



**అధినేత ఆదేశాల మేరకు పని చేస్తా: వర్మ**

చంద్రబాబుతో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ భేటీ అయ్యారు. పిఠాపురం నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేస్తుండటంతో వర్మతో మాట్లాడేందుకు చంద్రబాబు ఇంటికి పిలిపించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం వర్మ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. పవన్ గెలుపునకు సహకరిస్తానని వర్మ హామీ ఇచ్చారని చంద్రబాబు స్పష్టం చేశారు. సీటు త్యాగం చేసిన ఆయనకు మొదట విడతలో ఎమ్మెల్సీ ఇస్తానని చెప్పారు. అధినేత ఆదేశాల మేరకు తాను పని చేస్తానని వర్మ వెల్లడించారు.

# నేడు కార్యకర్తలకు అందుబాటులో పొన్నూరు వైకాపా అభ్యర్థి - అంబటి మురళి

పొన్నూరు, మేజర్ న్యూస్ : పొన్నూరు నియోజకవర్గ వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంబటి మురళీ కృష్ణ ఆదివారం ఉదయం 9:00 నుండి 10:30 గంటల వరకు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10:30 ని లకు సుద్దపల్లి గ్రామంలో జరిగే గ్రామ దేవతల పండుగ సందర్భంగా జరిగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11:30 నిఎల నుండి 7:30ఎని వరకు పొన్నూరు పట్టణం లోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. రాత్రి 9:00 గంటలకు..పొన్నూరు రూరల్ ఆరమండ గ్రామంలో జరిగే ఆరమండమ్మ తల్లీ గ్రామోత్సవం పాల్గొంటారనీ పార్టీ కార్యాలయం తెలిపింది కావున పార్టీ నాయకులు ,కార్యకర్తలు భారీగా ఈ కార్యక్రమంలో పాల్గొనవల్సిందిగా. అంబటి ..